ప్రజాశక్తి
శుక్రవారం 14 ఫిబ్రవరి 2025 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

నిధుల కోసం ఎదురుచూపులు

- నిలిచిపోయిన 'పల్లె పండుగ' రహదారుల బిల్లులు
- జిల్లాలో రూ.110 కోట్లతో రోడ్లు, డ్రైన్ల నిర్మాణ పనులు
- జిల్లాకు మంజూరయిన పనులు 881..
- పూర్తయినవి 424..
- రావలసిన బిల్లులు రూ.34 కోట్లు

రోడ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్న కలెక్టర్ వెంకటమురళి (ఫైల్)

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ఉపాధి హామీ నిధులతో పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల సందర్భంగా జిల్లాలోని ఆరు నియోజకవర్గాల పరిధిలో రూ.110 కోట్లతో 881 పనులను గ్రామ పంచాయతీల్లో చేపట్టారు. ఇందులో మొదటి విడతగా 656 పనులను, రెండో విడతలో 225 పనులను చేపట్టారు. దాదాపు అన్ని గ్రామ పంచాయతీల్లో ఉపాధి హామీ కింద రహదారులు, సైడు కాలువ పనుల నిర్మాణాలు ప్రారంభించారు. ఈ పనులన్నీ కూడా ఎలాంటి టెండర్లు లేకుండా నామినేషన్ పద్ధతిలో అప్పజెప్పారు. టెండర్ల ప్రక్రియ లేకపోవడంతో సదరు పనులన్నీ ఆయా గ్రామాల్లో ఉన్న అధికారపార్టీ నేతలే చేపట్టినట్లు చెబుతున్నారు. గత ఏడాది నవంబరు నెలలో ఈ పనులు ప్రారంభించగా డిసెంబరు మొదటివారం వరకు ఎప్పటి బిల్లులు అప్పుడే మంజూరయ్యాయి. దీంతో గ్రామాల్లో కూడా వేగంగా రోడ్ల నిర్మాణ పనులు చేపట్టారు. కానీ గత రెండు నెలలుగా బిల్లులు నిలిచిపోవడంతో పనులు చేపట్టిన కాంట్రాక్టర్లు, తెలుగు తమ్ముళ్లు దిగాలు పడ్డారు.

జిల్లాలో మొదటి విడతలో పర్చూరు నియోజకవర్గంలో రూ.23.86 కోట్లతో 186 పనులు చేపట్టారు. అద్దంకి నియోజకవర్గంలో రూ.19.10 కోట్లతో 191 పనులు, చీరాల నియోజకవర్గంలో రూ.4.10 కోట్లతో 79 పనులు, రేపల్లె నియోజకవర్గంలో రూ.9.70 కోట్లతో 70 పనులు, బాపట్ల నియోజకవర్గంలో రూ.7.54 కోట్లతో 66 పనులు, వేమూరు నియోజకవర్గంలో రూ.11.11 కోట్లతో 64 పనులు చేపట్టారు. పనుల ప్రారంభంలో జనవరి నాటికి సదరు పనులు పూర్తి చేయాలని నిర్దేశించారు. ఇప్పటి వరకు రూ.42 కోట్ల విలువైన 424 పనులు పూర్తి కాగా వాటికి సంబంధించిన బిల్లులు మాత్రం రూ.7.77 కోట్లు మాత్రమే వచ్చాయి. ఇంకా రావలసిన బిల్లులు రూ.34 కోట్ల వరకు పెండింగ్‌లో ఉండగా, పనులు పూర్తయ్యి.. బిల్లులు చేయవలసినవి రూ.31.47 కోట్ల వరకు ▶ 2లో

ఎస్పీ దామోదర్

నిర్దిష్ట ప్రణాళికతో పెండింగ్ కేసులు పరిష్కారం

నేర సమీక్షలో ఎస్పీ దామోదర్

మెయిన్ 6లో ▲

www.kimshospitals.com
KIMS | INSTITUTE OF VASCULAR SCIENCES
మీరు ఈ సమస్యలతో బాధపడుతున్నారా?



13 సంవత్సరాల అపార అనుభవము కలిగిన బృందం
డా. నరేంద్రనాద్ మేడా వారి వైద్య బృందం నుండి

డా|| బి.విశాల్
MBBS,DNB,M.Ch (Vascular Surgery.MMC, Chennai) Consultant Vascular & Endovascular Surgeon
తేది : 16-02-2025 ఆదివారం
కిమ్స్ హాస్పిటల్స్ నార్త్ బైపాస్ రోడ్, ఒంగోలు
ఉ|| 10గం|| నుండి సా|| 4గం||. వరకు అందుబాటులో ఉంటారు
వివరములకు: 08592-667788, 70958 78686

మాట్లాడుతున్న బాలోత్సవం అధ్యక్షులు బండారు లక్ష్మీనారాయణ

16న 'ప్రకాశం బాలోత్సవం'

- 38 అకడమిక్ అంశాలు
- 17 కల్చరల్ అంశాలు
- 8 స్టేజీలపై సాంస్కృతిక కార్యక్రమాలు

8లో ▲

బర్డ్‌ఫ్లూ కలకలం

- పడిపోయిన చికెన్ అమ్మకాలు
- ఇతర జిల్లాల నుంచి దిగుమతులపై ఆంక్షలు
- కోళ్లఫారాల రైతులకూ, వ్యాపారులకూ తీవ్ర నష్టమే..

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

సీజనల్ వ్యాధులు మనుషులకే కాదు జంతువులకూ, పక్షి జాతులకూ ఉంటాయి. అవి కాలానుగుణంగా సోకుతుంటాయి. ఇప్పుడు కోళ్లలో బర్డ్‌ఫ్లూ అనే వైరస్ సోకుతోంది. రాష్ట్రంలోకీ ప్రవేశించింది. ఈ కొద్ది పాటి సమయంలో కోళ్లను జాగ్రత్తగా పరిశీలించి వైరస్ బారినపడ్డ ప్రాంతాల్లో వాటిని దూరంగా ఉంచాల్సిన అవసరం ఉంది. బర్డ్‌ఫ్లూ అనగానే అందరూ గతంలో మాదిరిగా ఒక్కసారిగా చికెన్ కొనాలంటే భయపడుతున్నారు. కరోనా వైరస్ తర్వాత ఏ వైరస్ పేరు విన్నా సహజంగా ఆందోళన తప్పడం లేదు. ఏలూరులో ఒకరికి పాజిటివ్ నిర్ధారణ కావడంతో మరింత ఆందోళన పెరుగుతోంది. మరో వైపు రెండు, మూడు రోజులుగా మీడియాలో ఈ ప్రచారం ఎక్కువగా రావడంతో చికెన్ ధరలు తగ్గిపోయాయి. రెస్టారెంట్లలోనూ చికెన్ తినడానికి భయపడుతున్నారు. నిన్నమొన్నటి వరకూ కిలో రూ.220 ఉన్న చికెన్‌ధర ఇప్పుడు రూ.150కు పడిపోయింది. ధర తగ్గినా కొనేందుకు వెనకాడుతున్నారు. మటన్, చేపలు, రొయ్యలకు డిమాండ్ పెరిగింది. వీటి ధరలు పెరుగుతున్నాయి. ఇక కోళ్లను ఇతర జిల్లాల నుంచి దిగుమతులపైనా పశుసంవర్ధక శాఖ ఆంక్షలు పెట్టింది. గోదావరి జిల్లాల నుంచి కోళ్లను దిగుమతి చేసుకోవద్దంటూ అధికారులు వ్యాపారులను హెచ్చరిస్తున్నారు. దీని ప్రభావం మొత్తం పౌల్ట్రీరంగంపై పడింది. గతంలో మాదిరిగా నష్టాలపాలవుతున్నారు. కోళ్ల అమ్మకాలు ఆగాయంటే రూ.లక్షల్లోనే నష్టమంటున్నారు. ప్రస్తుతం చికెన్ దుకాణాలు వెలవెలబోతున్నాయి. కోళ్లఫారాల రైతులతో పాటు వ్యాపారులు నష్ట పోతున్నారు. వేలాది మంది ఈ రంగంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. దీని ప్రభావం వీరందరి పైనా ఉంటుందని భావిస్తున్నారు. నాన్‌వెజ్ రెస్టారెంట్లు, బిర్యానీ పాయింట్ల నిర్వాహకులకూ తీవ్రంగా నష్టం జరుగుతోంది. భారీగా కొను గోళ్లు పడిపోయాయి. నిత్యం కిటకిటలాడే బిర్యానీ పాయింట్లు కూడా ఖాళీగా ఉన్నాయి. జిల్లాలో యర్ర గొండపాలెం, మార్కాపురం, దర్శి, మార్టూరు, ఒంగోలు తదితర ప్రాంతాల్లో ▶ 2లో

అమృతమూర్తికి అశ్రుతాంజలి

కీ||శే|| గొడుగు మస్తాన్ గారు
గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్,
మైనంపాడు గ్రామం, సంతనూతలపాడు (మం)
మరణం: 05-02-2025
మంచితనం మానవత్వం మూర్తీభవించిన మహోన్నత వ్యక్తి మా కుటుంబ ఉన్నతికై నిరంతరం శ్రమించి మా అభివృద్ధికి బంగారు బాటలు వేసిన మహానుభావుడు మా తండ్రి గారైన కీ||శే|| గొడుగు మస్తాన్ గారి అకాల మరణానికి చింతిస్తూ.. ఆయన భౌతికంగా మాకు దూరమైనా ఆయన పంచిన జ్ఞాపకాలను స్మరించుకుంటూ.. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మనసారా కోరుకుంటూ... శోకతప్త హృదయాలతో...
భార్య : ఫరీదాబీ
కుమారులు - కోడళ్ళు
గొడుగు అబ్దుల్లా - మీనా
గొడుగు కాలేషా - బీబీ జాన్
- మరియు కుటుంబ సభ్యులు
గమనిక: తేది: 14.02.2025 శుక్రవారం రాత్రి గం. 7.30 ని||ల నుండి సంతనూతలపాడు మండలం మైనంపాడు గ్రామంలోని మా స్వగృహం నందు పెద్దకర్మ జరుగునని తెలియపరచడమైనది

నేడు దామోదరం సంజీవయ్య జయంతి

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెండో ముఖ్య మంత్రి దామోదరం సంజీవయ్య 105వ జయంతి 14న శుక్రవారం నాడు నిర్వహించనున్నట్లు సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎన్.లక్ష్మానాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. 14న ఉదయం ప్రకాశం భవనం ఎదుట జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా సంజీవయ్య విగ్రహానికి పూలమాల వేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి స్వామి, జడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, నగర మేయర్ గంగాడ సుజాత, జిల్లాలోని శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులు, పలు కార్పొరేషన్‌లకు చెందిన చైర్మన్లు పాల్గొంటారని తెలిపారు.

202 ఇంకుడు గుంతలు మంజూరు

ప్రజాశక్తి-కొండపి: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కొండపి మండలంలోని నాలుగు పంచాయతీలకు 202 ఇంకుడు గుంతలు మంజూరైనట్లు ఎంపీడీవో బి.రామాంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి విడతగా మండలంలోని వెన్నూరు, చినవెంకన్నపాలెం, మిట్టపాలెం, పెడకండ్లగుంట్లలో పనులు ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. ఇంకుడు గుంతలవలన మురుగు నీరు రోడ్లపైకి రాకుండా, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడానికి, సీజనల్ వ్యాధులు రాకుండా గ్రామాలలో మెరుగుపడుట, భూగర్భజలాలు పెంపుదలకు ఉపయోగపడతాయన్నారు.

మంటలను ఆర్పుతున్న ఫైర్ సిబ్బంది

వరిగడ్డి లారీ దగ్ధం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

విక్రయించేందుకు తెచ్చిన వరిగడ్డితో పాటు లారీ దగ్ధమైన సంఘటనలో రూ.1.90 లక్షలు నష్టం వాటిల్లింది. ఈ సంఘటన గురువారం యర్రగొండపాలెం మండలంలోని వీరభద్రాపురం గ్రామంలో జరిగింది. గ్రామస్తుల కథనం ప్రకారం.. కృష్ణా జిల్లా గుడివాడ ప్రాంతానికి చెందిన జొన్నలగడ్డ మల్లికార్జున అనే వ్యాపారి వరిగడ్డిని లారీలలో తెచ్చి యర్రగొండపాలెం ప్రాంతంలో విక్రయిస్తుంటాడు. ఇదే క్రమంలో గురువారం కూడా తాను తెచ్చిన వరిగడ్డిని విక్రయించేందుకు వీరభద్రాపురం గ్రామానికి తీసుకెళ్లాడు. అక్కడ కొందరు కొంతగడ్డిని కొనుగోలు చేశారు. లారీ నుంచి ఆ గడ్డిని దించే క్రమంలో వరిగడ్డి లారీకి విద్యుత్ తీగలు తగిలాయి. వెంటనే మంటలు రేగాయి. దీంతో పెద్ద ప్రమాదం జరిగిపోతుందనే భయంతో గ్రామస్తులు లారీని ఊరి బయటకు తీసుకెళ్లాలని కోరారు. వరిగడ్డి లారీ డ్రైవర్ చాకచక్యంగా లారీని వీరభద్రాపురం పొలిమేర ప్రాంతానికి తీసుకెళ్లాడు. అప్పటికే లారీలోని వరిగడ్డితో పాటు లారీ క్యాబిన్ తగలబడింది. గ్రామస్థుల సమాచారంతో ఫైర్ సిబ్బంది చేరుకొని మంటలను అదుపులోకి తెచ్చారు. నష్టపోయిన తమను ప్రభుత్వమే ఆదుకోవాలని బాధితుడు కోరుతున్నాడు. ఈ

బర్డ్‌ఫ్లూ కలకలం

(మొదటిపేజీ తరువాయి)

కోళ్ల ఫారాలున్నాయి. ఈ ఫారాల్లో పశు సంవర్ధశాఖ గణాంకాల ప్రకారం 1,62,500 గుడ్డు పెట్టే కోళ్లు ఉన్నాయి. వీటి ద్వారా ఏటా 3,20,77,500 కోడిగుడ్లు ఉత్పత్తి అవుతాయని అంచనా. ప్రస్తుతం జిల్లాలో కోళ్లకు బర్డ్‌ఫ్లూ లక్షణాలు కనిపించలేదని పశుసంవర్ధక శాఖ జేడీ బేబీరాణి వెల్లడించారు. అదే సమయంలో జాగ్రత్తలు కూడా చెబుతున్నారు. కోళ్లఫారాల వద్ద చనిపోయిన కోళ్లను పరీక్ష చేయించడం, పక్షులేమైనా చనిపోయి పడి ఉన్నా వాటిని కూడా తాకకుండా పరీక్షలు చేయించాలని సూచిస్తున్నారు. చేతులు శుభ్రంగా కడుక్కోవడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలి. కోళ్ల ఫారాల్లో పనులు చేసే కూలీలకూ ఈ వ్యాధి సోకే ప్రమాదం ఉంది. అందువల్ల కూలీలు కూడా జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంది. ఏదేమైనా ప్రస్తుతం జిల్లాలో కోళ్లకు బర్డ్‌ఫ్లూ లక్షణాలు లేకపోయినా ఇతర ప్రాంతాల్లో పరిస్థితులు చూశాక ఇక్కడ కూడా ఆందోళన తప్పడం లేదు. ఇప్పటికే ఈ రంగంపై తీవ్ర ప్రభావం చూపింది.

CHANGE OF NAME

I, **VASANTHI NAYUDU KOTIPALLI,** (Old Name) W/o. **DEEPAK KUMAR REDDY PALURI,** resident of Door No.35-2-164/2, keasava swamy peta, opp : zakaraiah hospital, Ongole, Prakasam District, Andhra Pradesh, India. Have Changed my name to **VASANTI NAYUDU KOTIPALLI** (New Name) W/o.**DEEPAK KUMAR REDDY PALURI,** Hereafter my name is known as **VASANTI NAYUDU KOTIPALLI**

మహారాజశ్రీ అదనపు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్ట్, నరసరావుపేట..

I.P 16/2023

జమ్ముల ప్రభాకరరావు .... పిటిషనర్

V/S

మల్లాది నాగేశ్వరరావు & వగైరాలు...రెస్పాండెంట్స్

To,

R 20) జమ్ముల సౌజన్య D/o రామారావు,
R 73) జమ్ములు శేషగిరి S/o వెంకట సుబ్బయ్య,
R 74) జమ్ముల హరికృష్ణ S/o రామేశ్వరరావు,
R 87) జమ్ముల శ్రీనివాసరావు S/o యోగయ్య,
R 88) జమ్ముల కళ్యాణి D/o సింగరకొండ ఆంజనేయులు,
R 90) దావులూరి రవి C/o జమ్ముల ఆంజనేయులు,
R 111) ఏలూరు శేషగిరిరావు S/o వెంకటేశ్వర్లు

పై వారందరి అడ్రస్ R/o పట్టేపురం గ్రామం, సంతమాగులూరు, మండలం బాపట్ల జిల్లా.

సదరు పై నెంబరు పిటిషన్ లో పిటిషనర్ మీకు శ్రీ కోర్టు వారి ద్వారా, పోస్టల్ ద్వారా ఎన్నిసార్లు నోటీసు పంపించిననూ మీరు నోటీసు తీసుకొనని కారణంగా శ్రీ కోర్టు వారు ఈ పేపరు ప్రకటన తెలియజేయవలెనని ఉత్తర్వులు జారీ చేసి మీ నోటీసు నిమిత్తం ది.5-03-2025 కు వాయిదా వేసి ఉన్నారు. సదరు వాయిదా తేదీన ఉదయం 10:30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా కానీ, న్యాయవాది ద్వారా కానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించబడునని ఇందు మూలంగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)

వాయిదా ది.5-03-2025

ఇట్లు.
కె.ఆనంద్ కుమార్,
న్యాయవాది,
నరసరావుపేట, పల్నాడు జిల్లా.

పరిశ్రమల స్థాపన కోసం ఔత్సాహికులను ప్రోత్సహించాలి

జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

మాట్లాడుతున్న సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్

పరిశ్రమల స్థాపన కోసం ఔత్సాహికులను మరింత ప్రోత్సహించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్‌జైన్ తెలిపారు. పరిశ్రమల ప్రోత్సాహక, అభివద్ధిపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం జిల్లా సంయుక్త కలెక్టర్ అధ్యక్షతన స్థానిక కలెక్టరేట్‌లో గురువారం జరిగింది. బాపట్ల జిల్లాలోని వివిధ పరిశ్రమల నుంచి ఉత్పత్తి అవుతున్న వస్తువులను ఇతర ప్రాంతాలకు ఎగుమతి అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జేసీ చెప్పారు. ఉద్యాన పంటలను, సేంద్రీయ పద్ధతిలో ఉత్పత్తి చేస్తున్న తృణధాన్యాలు, పప్పుధాన్యాలు ఎగుమతి చేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు. తద్వారా ఉత్పత్తిదారులకు ఎంతో ప్రోత్సాహం ఉంటుందని, ఉత్పత్తులు పెరుగుతాయన్నారు. బాపట్ల జిల్లాలో పరిశ్రమల స్థాపనకు అధికారులు కృషి చేయాలన్నారు. పీఎంఈజిపి పథకం కింద జిల్లాలో 189 దరఖాస్తులు వచ్చాయన్నారు. అందులో 90 యూనిట్లకు రూ.2.81 కోట్లు మంజూరు చేశామన్నారు. పీఎం విశ్వకర్మ పథకం కింద 36,300 దరఖాస్తులు వచ్చాయన్నారు. ఇందులో 4,771 దరఖాస్తులను జిల్లా స్థాయి నుంచి అధికారికంగా ఆమోదిస్తూ ప్రభుత్వానికి నివేదించామన్నారు. యూనిట్లు స్థాపించిన వారికి రాయితీ నిధులు విడుదలకు ఆమోద ముద్ర వేశారన్నారు. 400 యూనిట్లకు రూ.9.13 కోట్ల రాయితీ సొమ్ము విడుదల చేయాలని ఆమోదిస్తూ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతున్నట్లు ప్రకటించారు. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల సర్వే ప్రక్రియ 68.87 శాతం జరగడంపై ఆరా తీశారు. ఈ పరిశ్రమలు జిల్లాలో 56,641 ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించామన్నారు. ప్రస్తుతం 36,744 పరిశ్రమల విద్యుత్ కనెక్షన్లను గుర్తించి జియోట్యాగ్ చేశామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సూచన మేరకు పరిశ్రమల పార్క్ ఏర్పాటు కోసం 75 ఎకరాల భూమిని గుర్తించే ప్రక్రియ చేపడతామన్నారు. సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జిఎం బి శ్రీనివాసరావు, కమిటీలోని అధికారులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ మార్కాపురం జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఐ.ఎ. 1376/2024 ఇన్ ఓ.ఎస్. 587/2024

గాథంశెట్టి వెంకట సుబ్బారావు ... పిటీషనర్/వాది

వర్సెస్

వెలుగూరి ప్రసాద్ అలియాస్ వెలుగూరి వెంకట సత్య వరప్రసాద్ ...రెస్పాండెంట్/ప్రతివాది

టు,

వెలుగూరి ప్రసాదు అలియాస్ వెలుగూరి వెంకట సత్య వరప్రసాద్ తండ్రి: కోదండ రామయ్య, నివాసం: బడిచెర్ల గ్రామం, మార్కాపురం మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాను వాది ప్రతివాదిపై ప్రామిసరీ నోటు బాకీ రాబట్టు నిమిత్తం పై కోర్టులో దాఖలు చేసినారు. దావాలో ఐ.ఎ. 1376/2024 అను పిటీషన్‌ను, పిటీషన్ ఆస్తి జప్తు నిమిత్తం దాఖలు చేయగా ఐ.ఎ. నోటీసులు ముట్టని కారణంగా, కోర్టు వారు పేపరు ప్రకటన కొరకు ఉత్తర్వులు జారీ చేసియున్నారు. కావున మీరు తేదీ: 04-03-2025న ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా లేదా వకీలు ద్వారా హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమందు పిటీషన్‌ను తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వులతో)

వాయిదా: 04-03-2025 **ఇ.శారద,**
మార్కాపురం **అడ్వకేట్, మార్కాపురం.**

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టులో ఒంగోలు

I.A.No. 237/23 A.S.No. /25

చుంచు సరస్వతమ్మ ...పిటిషనరు

Vs

ఇంకొల్లు మారుతీ శశికళ వగైరాలు ...రెస్పాండెంట్లు

నోటీసు

To.

R3. పల్లి నరసింహారెడ్డి, S/o. నరసింహ, నిర్మల్ నగర్ పార్కు ఎదురు, ఒంగోలు, ప్రకాశం జిల్లా.

పై నెంబరుగల పిటిషనులో ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినను జారీ కాబడి యుండలేదు. కావున శ్రీ కోర్టు ఉత్తర్వుల ప్రకారం తెలియజేయునది ఏమనగా తేది: 19/2/2025 ఉ॥ 10.30 గం॥లకు పైన తెల్పిన కోర్టులో మీరు స్వయంగా కాని లేదా వకీలు ద్వారా కాని హాజరై ఆక్షేపణలు తెలుపుకొనేది. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

ఇట్లు
చుండూరి వెంకట్రావు,
మోరబోయిన కోటయ్య,
పసుపులేటి గోపాలరావు,
పేర్ల మల్లిఖార్జునరావు,
అడ్వకేట్లు,
జిల్లా కోర్టు ఎదురు, ఒంగోలు, ప్రకాశం జిల్లా,
సెల్: 9440510269

మహారాజశ్రీ నరసరావుపేట ప్రిన్సిపల్ సీనియర్ సివిల్‌జడ్జి గారి కోర్టులో

O.S. 117/2018 I.A. 79/2023
IA 432/2024 IA 433/ 2024 IA 434/2024

పిటీషనర్లు/ వాదులు :

1) తనుబొద్ది వెంకిరెడ్డి (డైడ్)
2) తనుబొద్ది తులశమ్మ
3) మాదన శివలీల
4) కంబాల రమాదేవి
5) తనుబొద్ది శ్రీనివాసరెడ్డి

అండ్

రెస్పాండెంట్లు :

1) తనుబొద్ది జయరామిరెడ్డి
2) తనుబొద్ది సుందరరామిరెడ్డి
3) తనుబొద్ది రత్నారెడ్డి
4) కల్లి వీర నాగిరెడ్డి
5) తనుబొద్ది నాగమల్లేశ్వరి
6) జంగా మస్తానమ్మ
7) మున్నంగి స్వరాజ్యం (చనిపోయినది)
8) తాడిపర్తి భారతమ్మ
9) మున్నంగి పద్మావతి
10) మున్నంగి శ్రీనివాసరెడ్డి
11) మున్నంగి కోమలి

టు :

ఆర్9) : మున్నంగి పద్మావతి, తండ్రి వెంకటేశ్వరరెడ్డి, టైలరింగ్ వర్క్, డోర్ నెం. 5-1-34(1), పంగల్‌రోడ్డు, కొణిజేడు బస్టాండ్, పాత కరెంటు ఆఫీసు ప్రక్కన, ఒంగోలు టౌన్.

ఆర్10) మున్నంగి శ్రీనివాసరెడ్డి, తండ్రి : వెంకటేశ్వరరెడ్డి, వ్యాపారం, డోర్ నెం. 5-1-34(1), పంగల్‌రోడ్డు, కొణిజేడు బస్టాండ్, పాత కరెంటు ఆఫీసు ప్రక్కన, ఒంగోలు టౌన్.

పై నెంబరు దావాలో పిటీషన్లు పైన శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారం ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ మీరు తీసుకోనందున ఈ పేపరు నోటీసు ద్వారా పై కోర్టువారి ఎదుట ది.21-2-2025 తేదీ ఉదయం 10-30 గ.లకు మీరు హాజరయి మీకు గల ఆక్షేపణలు తెలుపుకో వలెను. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదాతేది : 21-02-2025

జి.వి.సుబ్రహ్మణ్యం,
జి.ఎస్.సుధాకర్‌రెడ్డి,
పిటీషనర్ల తరఫు అడ్వకేట్లు

నిధుల కోసం ఎదురుచూపులు

(మొదటిపేజీ తరువాయి)

ఉన్నాయి. గత ప్రభుత్వంలో మాదిరిగా ఇలా బిల్లులు నిలిచిపోవడంతో పనులు కూడా అరకొరగా సాగుతున్నాయి.

జిల్లాలో స్థానిక టిడిపి నేతల కనుసన్నల్లో పనులు చేపట్టిన వారు తగిన నాణ్యతా ప్రమాణాలు లేకుండా రోడ్డు నిర్మాణ పనులు చేస్తున్నట్లు ఆరోపణలున్నాయి. అలాగే గ్రామీణ ఉపాధి హామీ కింద సదరు పనులు చేపట్టినప్పటికీ ఎక్కడా కూడా ఉపాధి హామీ కూలీలకు పనికల్పించే దిశగా పనుల రూపకల్పన జరిగిన దాఖలాలు లేవు. కూలీలకు ఈ పనుల్లో ఉపాధి లేకుండా పోయింది. గ్రామీణ ప్రాంతాల్లో నివాసం ఉంటున్న ఉపాధి హామీ కూలీలకు ఏడాదిలో కనీసం 100 రోజులు వేతన ఉపాధి కల్పించటం, వారి జీవనోపాధులు మెరుగు పరచటం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ముఖ్య ఉద్దేశ్యం. కేంద్రప్రభుత్వ ఉపాధి హామీ నిధులతో చేపట్టాల్సిన పనుల గుర్తింపు కోసం కూటమి ప్రభుత్వం గ్రామ పంచాయతీల్లో పల్లె పండగ వారోత్సవాలు నిర్వహించారు. ఉపాధి హామీ కింద పనులను గుర్తించారు. గ్రామాల్లో పండ్ల తోటలు, గోకులాల వంటి నిర్మాణాలతో పాటు నీటి ఎద్దడి గ్రామాల్లో ఉపాధి హామీ నిధులతో చెక్ డ్యామ్‌లు, నీటి కుంటలు నిర్మించి భవిష్యత్తులో నీటి ఎద్దడి లేకుండా చేయడం, ఇంకుడు గుంతల ఏర్పాటు, గ్రామాల్లో అవసరమైన చోట్ల సిమెంట్ రోడ్లు, డ్రెన్లు, బీటీ రోడ్ల నిర్మాణాలకు చేపట్టాలి. కానీ జిల్లాకు మంజూరయిన 881 పనుల్లో అత్యధికంగా సిమెంట్ రోడ్ల పనులు చేపట్టారు. ఉపాధి హామీ నిధుల్లో భాగంగా చేపట్టిన పనుల్లో ఎక్కడ కూడా కూలీలకు పనులు లభిస్తున్న పరిస్థితి లేదు.

మహారాజశ్రీ మార్కాపురం జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్. 587/2024

గాథంశెట్టి వెంకట సుబ్బారావు ... వాది

వర్సెస్

వెలుగూరి ప్రసాద్ అలియాస్ వెలుగూరి వెంకట సత్య వరప్రసాద్ ... ప్రతివాది

టు,

వెలుగూరి ప్రసాదు అలియాస్ వెలుగూరి వెంకట సత్య వరప్రసాద్ తండ్రి: కోదండ రామయ్య, నివాసం: బడిచెర్ల గ్రామం, మార్కాపురం మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాను వాది ప్రతివాదిపై ప్రామిసరీ నోటు బాకీ రాబట్టు నిమిత్తం కోర్టులో దావా వేయగా, మీకు కోర్టు వారు పంపిన నోటీసు ముట్టని కారణంగా, పేపరు ప్రకటన కొరకు ఉత్తర్వులు జారీ చేసియున్నారు. కావున మీరు తేదీ: 04-03-2025న ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా లేదా వకీలు ద్వారా హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమందు కేసు తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వులతో)

వాయిదా: 04-03-2025 **ఇ.శారద,**
మార్కాపురం **అడ్వకేట్, మార్కాపురం.**

మహారాజశ్రీ మార్కాపురం జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్. 656/2021

బిల్లారి పుల్లయ్య ... వాది

వర్సెస్

జినుకూటె బెన్నెయ్య (చనిపోయినందున వారసులు) పీరమ్మ మరియు ఇతరులు ... ప్రతివాదులు

టు,

డి-3: జినుకూటి పెద్ద యేసు, తండ్రి: లేట్ బెన్నెయ్య
డి-5: జినుకూటి కొండయ్య, తండ్రి: లేట్ బెన్నెయ్య
డి-6: కుంచెం రూతమ్మ, భర్త: చిన్నెయ్య

అందరి నివాసం: డోర్ నెం: 2-67, రామసముద్రం గ్రామం, త్రిపురాంతకం మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాను వాది మీ పైన మరియు కొంతమంది పైన ప్రామిసరీ నోటు బాకీ వసూలు చేసుకొను నిమిత్తం దావాను దాఖలు చేసియున్నారు. ఈ దావా నందు కోర్టు వారి ద్వారా మీకు ఎన్ని పర్యాయములు దావా సమనులు పంపిననూ తీసుకొనుట లేని కారణంగా కోర్టు వారు పేపరు ప్రకటన ద్వారా మీకు దావా సమనులు జారీ చేయాలని ఆర్డర్ వేసియున్నారు. కావున మీకు ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల 04-03-2025వ తేదీన ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా కానీ లేదా వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమందు విమర్శచేసి తీర్మానించబడునని ఖండితముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వులతో)

వాయిదా: 04-03-2025

ఆర్.వి.నాగేశ్వరశాస్త్రి,
న్యాయవాది, మార్కాపురం.

ట్రాఫిక్ నియమాలు పాటించాలి

ఏకేయూ వీసీ ప్రొఫెసర్ మూర్తి

రహదారి భద్రతపై అవగాహనా సదస్సు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

వాహన చోదకులు ట్రాఫిక్ నియమాలు పాటించాలని ఆంధ్ర కేసరి యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ డాక్టర్ డివిఆర్ మూర్తి సూచించారు. గురువారం 30వ జాతీయ రహదారి భద్రత మాస ఉత్సవాల సందర్భంగా ఒంగోలు ఏకే యూనివర్సిటీలో రహదారి భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాల్లో పరిమితికి

మాట్లాడుతున్న వైస్‌ఛాన్సలర్ డాక్టర్ మూర్తి

మించి ప్రయాణికులను అనుమతించరాదని, మితిమీరిన వేగంతో డ్రైవింగ్ చేయరాదని, వాహనాన్ని నడిపే వారంతా తప్పని సరిగా లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా వాహన భద్రతల విషయంలో పలు సూచనలు చేశారు. ఈ సదస్సుకు అధ్యక్షత వహించిన యూనివర్శిటీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజ మోహన్ రావు మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడుపరాదని, అదే సమయంలో తప్పనిసరిగా వాహనం యొక్క ధ్రువపత్రాలను, ఫిట్నెస్, పర్మిట్ చెల్లుబాటులో ఉండే విధంగా ఎప్పటికప్పుడు పరిశీలించుకోవాలన్నారు. అనంతరం యూనివర్శిటీ ఎన్.ఎస్. సి విభాగం సమన్వయ కర్త డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్ వందన సమర్పణ గావించారు. ఈ కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్.నిర్మలా మణి, సి.డి.సి.డీన్ ప్రొఫెసర్ జి.సోమ శేఖర్ పాల్గొన్నారు.

16న నరసం వార్షికోత్సవ సదస్సు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

నరసం (నవ్యాంధ్ర రాష్ట్ర రచయిత్రుల సంఘం) 7వ వార్షికోత్సవం సందర్భంగా రాష్ట్ర సదస్సు నరసం ఆధ్వర్యంలో కర్నూలులో ఈనెల 16వ తేదీ ఆదివారం ఉదయం జరుగుతుందని నరసం రాష్ట్ర గౌరవాధ్యక్షురాలు శ్రీమతి తేళ్ళ అరుణ ఒక ప్రకటనలో తెలిపారు. కర్నూలులోని టి.జి.వి.కళాక్షేత్రంలో జరిగే ఈ కార్యక్రమానికి నరసం రాష్ట్ర సహాయ కార్యదర్శి డాక్టర్ దండబోయిన పార్వతి, నరసం కర్నూలు జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి కా.వెం.సుబ్బలక్ష్మి, సభాధ్యక్షులుగా పూర్వ రాజ్య సభ సభ్యులు, ప్రముఖ పారిశ్రామికవేత్త టి.జి.వెంకటేష్, నరసం రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి కళావతి చిన్నలక్ష్మి, ప్రధాన కార్యదర్శి శ్రీమతి పాతూరి అన్నపూర్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శ్రీమతి సింహాద్రి జ్యోతిర్మయి పాల్గొంటారని ఆమె తెలిపారు.

మూడోరోజు మున్సిపల్ కార్మికుల రిలే దీక్ష

ప్రజాశక్తి -ఒంగోలు సబర్బన్

మున్సిపల్ కార్మికుల రాష్ట్రవ్యాప్త రిలే దీక్షలలో భాగంగా ఒంగోలులో చేపట్టిన దీక్షలు మూడో రోజుకు చేరాయి. గురువారం ఈ దీక్షలను సిఐటియు నగర ఉపాధ్యక్షులు తంబి శ్రీనివాసులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులు, ఆప్కాస్‌లో పనిచేస్తున్న కార్మికులు సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. గతంలో 17 రోజులు సమ్మె కాలంలో మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన ఒప్పందాలు, హామీలను వెంటనే జీవోల రూపంలో విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవాధ్యక్షులు టి.మహేష్, యూనియన్ నగర కార్యదర్శి

దీక్షలో పాల్గొన్న మున్సిపల్ కార్మికులు

టి.విజయమ్మ, నాయకులు ఎం.బాబు, ఏ.రవి, ఎం.జేమ్స్, కార్మికులు నాగమ్మ, కాంచన, అబ్రహం, మరియమ్మ, హైమావతి, వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

శేషయ్య కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న మంత్రి స్వామి

బోడపాటికి మంత్రి స్వామి నివాళి

ప్రజాశక్తి-టంగుటూరు

టంగుటూరు మండలంలోని వెలగపూడిలో టిడిపి నాయకులు బోడపాటి శేషయ్య గురువారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖా మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి బోడపాటి శేషయ్య భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బోడపాటి కుటుంబ సభ్యులను పరామర్శించారు. టీడీపీ అండగా ఉంటుందని తెలిపారు. మంత్రి వెంట కోటపాటి వెంకటేశ్వర్లు, వేలూరి శ్రీనివాసరావు, డోలా సురేష్ పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

రహదారుల వెంట వ్యర్థాల తొలగింపు

ప్రజాశక్తి-చీమకుర్తి

మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఒంగోలు-కర్నూలు రోడ్డు, ఆర్‌ఎల్ పురం రోడ్ల వెంబడి ఉన్న ఘన వ్యర్థ పదార్థాల తొలగింపునకు శ్రీకారం చుట్టారు. చీమకుర్తి గ్రానైట్ ఓనర్స్ అసోసియేషన్ మరియు జిల్లా కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో గురువారం ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ముందుగా రామతీర్థంలోని వీటీసీ సెంటర్లో ఏర్పాటు చేసిన గ్రానైట్ ప్రతినిధుల సమావేశంలో జిల్లా కాలుష్య నియంత్రణ మండలి అధికారి జి.రాఘవరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మూడో శనివారాన్ని స్వచ్ఛ ఆంధ్ర, పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాలను చేపట్టిందని తెలిపారు. ఇందులో భాగంగా ప్రతి ఒక్కరూ మూడో శనివారం పరిశుభ్రత కార్యక్రమాలను చేపట్టాలని కోరారు. రామతీర్థం సెంటర్ నుంచి ఆర్‌ఎల్‌పురం రోడ్డు మరియు ఒంగోలు కర్నూలు రోడ్డు వెంబడి ఉన్న గ్రానైట్ ఘన వ్యర్థాల తొలగింపు కార్యక్రమం ప్రారంభించారు. గురువారం

పనులు ప్రారంభిస్తున్న దృశ్యం

నుంచి 15వ తేదీ వరకు పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలలో మైనింగ్ శాఖ అధికారి రాజశేఖర్, గ్రానైట్ ఓనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎస్‌ఏ అజీమ్, ఉపాధ్యక్షుడు చలువాది బద్రీనాథ్, చంద్రారెడ్డి, చీమకుర్తి మున్సిపల్ కమిషనర్ వై.రామకృష్ణయ్య, వీటీసీ సెంటర్ కార్యదర్శి సుభాస్కర్ రెడ్డి, వివిధ గ్రానైట్ కంపెనీల ప్రతినిధులు జయరామిరెడ్డి, పరుచూరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మంత్రి స్వామితో మాట్లాడుతున్న ఎరిక్షన్‌బాబు

మంత్రి స్వామిని కలిసిన ఎరిక్షన్ బాబు

ప్రజాశక్తి-టంగుటూరు

మండలంలోని తూర్పునాయుడుపాలెంలో మంత్రి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖా మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామిని యర్రగొండపాలెం టిడిపి ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు మర్యాద పూర్వకంగా కలిశారు. పలు అభివృద్ధి కార్యక్రమాలపై మంత్రి స్వామితో చర్చించారు.

రైతు గుర్తింపు కార్డులకు నమోదు చేసుకోవాలి

జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు

ప్రజాశక్తి-శింగరాయకొండ

సాగు చేస్తున్న రైతులందరూ గుర్తింపు కార్డుల కోసం తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.శ్రీనివాసరావు అన్నారు. గురువారం నాడు శింగరాయకొండ మండలంలోని కలికివాయ గ్రామంలోని స్థానిక రైతు సేవా కేంద్రంలో ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేసుకున్న రైతులందరికీ 11 అంకెల విశిష్ట గుర్తింపు సంఖ్య (యూనిక్ ఐడి నంబర్) ఇస్తున్నట్లు తెలిపారు. 2025-26 నుంచి పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, వడ్డీలేని పంట రుణాలు, ఇన్‌పుట్ సబ్సిడీ, సూక్ష్మ సేద్య పరికరాలు, ఇతర రాయితీ పథకాలు మొదలైనవి ఈ ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదైన రైతులకు మాత్రమే వర్తిస్తాయన్నారు. కావున గ్రామంలోని రైతులందరూ ఫార్మర్ రిజిస్ట్రీలో వ్యవసాయ సహాయకుల ద్వారా నమోదు చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వి.సుధాకర్, సాంకేతిక వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు నాయక్, గ్రామ వ్యవసాయ సహాయకులు శారద పాల్గొన్నారు.

టంగుటూరు: కేంద్ర ప్రభుత్వం రైతుల కోసం గుర్తింపు సంఖ్య ఉన్న కార్డు ఇవ్వాలని నిర్ణయించిందని, సాగు చేసిన రైతులందరూ ఈ కార్డు కోసం నమోదు చేయించుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి యస్.శ్రీనివాసరావు అన్నారు. మర్లపాడులో వ్యవసాయాధికారి జి.స్వర్ణలత అధ్యక్షతన రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమో దు కార్యక్రమానికి గ్రామసభ నిర్వహించారు. ఇకపై ప్రభుత్వం ద్వారా వచ్చే పథకాలు పీఎం కిసాన్, విత్తనాలు, యంత్ర పరికరాలు, వ్యవసాయ శాఖ ద్వారా వచ్చే లబ్ధి వంటివి రైతులకు రావాలంటే ఈ గుర్తింపు సంఖ్య తప్పని సరిగా ఉండాలన్నారు.

మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ మహేంద్ర

బైక్ అదుపు తప్పి వ్యక్తి మృతి

ప్రజాశక్తి-టంగుటూరు

జరుగుమల్లి మండలంలోని కామేపల్లి పోలేరమ్మ దేవాలయం వద్ద బైకు అదుపు తప్పి వ్యక్తి మృతి చెందిప సంఘటన గురువారం జరిగింది. వెలిగండ్ల మండలం, నరసమాంభాపురం గ్రామానికి చెందిన మారెడ్డి వెంకటేశ్వర్లు (46) కామేపల్లిలోని పోలేరమ్మ దేవాలయానికి పూజలు చేసుకోవడానికి గురువారం వచ్చారు. పూజలు నిర్వహించిన అనంతరం తిరుగు ప్రయాణంలో మద్యం మత్తులో కామేపల్లికి కిలోమీటరు దూరంలో మలుపు వద్ద బైకును అదుపు చేయలేక తొట్టిని ఢీకొట్టాడు. దీంతో తలకు, నుదుటిపై గాయమై మృతి చెందారు. జరుగుమల్లి ఎస్ఐ మహేంద్ర సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడు మృతి

ప్రజాశక్తి-సంతమాగులూరు

మండలంలోని సంతమాగులూరు, పాత మాగులూరు గ్రామాల మధ్య గుంటూరు, కర్నూలు రహదారిపై గురువారం తెల్లవారుజామున గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒక యువకుడు మృతి చెందాడు. పోలీసుల వివరాలు ప్రకారం.. పల్నాడు జిల్లా, నూజెండ్ల మండలం రెడ్డిపాలెం గ్రామానికి చెందిన కొర్రపాటి కోటేశ్వరరావు (26) నరసరావుపేటలోని లలిత జ్యువెలర్స్‌లో పనిచేస్తున్నాడు. పని ముగించుకుని తన మోటార్ సైకిల్‌పై వస్తుండగా సంతమాగులూరు సమీపంలో ఉన్న బ్రిడ్జి వద్ద ఎదురుగా వచ్చిన గుర్తు తెలియని వాహనం ఢీకొంది. దీంతో కోటేశ్వరరావు రోడ్డుపై పడ్డాడు. తలకు బలమైన గాయమై రక్తస్రావం జరిగింది. స్థానికులు క్షతగాత్రున్ని నరసరావుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కోటేశ్వరరావు చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుని తల్లి కొర్రపాటి జ్యోతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పట్టాభిరామయ్య తెలిపారు.

కోటేశ్వరరావు మృతదేహం

రేడియం స్టిక్కర్ అంటిస్తున్న దృశ్యం

ట్రక్కులకు రేడియం స్టిక్కర్లు ఏర్పాటు చేసుకోవాలి

ప్రజాశక్తి-కొండపి

ట్రాక్టర్ ట్రక్కులకు రేడియం స్టిక్కర్లను ట్రాక్టర్ యజమానులు ఏర్పాటు చేసుకోవాలని కొండపి సర్కిల్ సిఐ జి.సోమశేఖర్ తెలిపారు. ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఉత్తర్వుల ప్రకారం కనిగిరి ఎస్డిపిఓ సూచనలు మేరకు గురువారం కొండపి సర్కిల్ పరిధిలోని ట్రాక్టర్ల ట్రక్కులకు రేడియం స్టిక్కర్స్‌ను అంటించారు. రేడియం స్టిక్కర్లు అంటించడం వల్ల ప్రమాదాలు జరగకుండా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమం సర్కిల్ పరిధిలో నిరంతరాయంగా జరుగుతుందని కొండపి సిఐ జి.సోమశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ప్రేమకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

నల్ల బర్లీ పొగాకును కొనుగోలు చేయాలి

రైతు సంఘం జిల్లా కార్యదర్శి తలపనేని రామారావు

ప్రజాశక్తి - పంగులూరు

కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి నల్లబర్లీ పొగాకును కొనుగోలు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రైతు సంఘం బాపట్ల జిల్లా కార్యదర్శి తలపనేని రామారావు డిమాండ్ చేశారు. నల్ల బర్లీ పొగాకును కొనుగోలు చేయాలని కోరుతూ రైతు సంఘం ఆధ్వర్యంలో మండల వ్యవసాయ శాఖ అధికారి డి.సుబ్బారెడ్డికి గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ బాపట్ల జిల్లాలోని అద్దంకి,పర్చూరు నియోజకవర్గాల్లో సుమారు 90 వేల ఎకరాల్లో తెల్లబర్లీ, నల్లబర్లీ పొగాకును సాగు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం తెల్లబర్లీ పొగాకును జిపిఐ అనే ప్రైవేటు కంపెనీ కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. గత రెండు మూడు సంవత్సరాలుగా మిర్చి పంట దెబ్బతిని సరిగా దిగుబడులు రాక, గిట్టుబాటు ధరలు లేక రైతులు ఈ ఏడాది బర్లీ పొగాకును పెద్దఎత్తున సాగు చేసినట్లు తెలిపారు. గత సంవత్సరం బర్లీ పొగాకు మంచి ధర పలకడంతో ఈ సంవత్సరం కూడా మంచి ధర ఉంటుందని ఆశతో రైతులు బర్లీ పొగాకును సాగు చేసినట్లు తెలిపారు. అయితే రైతుల బలహీనతను గమనించిన ప్రైవేట్ పొగాకు కంపెనీలు ఈ ఏడాది పొగాకు ధరలు బాగా తగ్గించినట్లు తెలిపారు. దిగుబడి తగ్గి, గిట్టుబాటు ధరలు లేక పోవడంతో రైతులు నష్టపోవాల్సి వస్తుందన్నారు. చెప్పారు. నల్లబర్లీ పొగాకును కంపెనీలు కొనుగోలు చేయడం లేదన్నారు. దీంతో దళారులు నల్లబర్లీ పొగాకు క్వింటా రూ.3 వేల నుంచి రూ.4 వేల మించి కొనుగోలు చేయడం లేదన్నారు. దీంతో రైతులకు ఏమి చేయాలో అర్థం కాని పరిస్థితి నెలకొందన్నారు. బర్లీ పొగాకు సాగు చేయాలని ప్రోత్సహించిన ప్రైవేటు పొగాకు కంపెనీలు నల్లబర్లీని కొనుగోలు చేయడం లేదన్నారు. దీంతో దళారులు తక్కువ ధరలకు అడగటం రైతులు ఆవేదన చెందుతున్నట్లు తెలిపారు. పొగాకు సాగులో 80 శాతం మంది కౌలు రైతులే ఉన్నారన్నారు. అధిక వడ్డీలకు అప్పులు తీసుకొచ్చి, పెట్టుబడులు పెట్టి సాగు చేసినా వ్యవసాయం నష్టాలు వైపే చూపుతుందన్నారు. బర్లీ పొగాకును కూడా బోర్డు క్రిందకు చేర్చి ప్రభుత్వమే ప్రైవేటు వ్యాపారుల ద్వారా గిట్టుబాటు ధరలకు కొనుగోలు చేయించాలని రామారావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.

వ్యవసాయ శాఖ అధికారికి వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

విజేతలను అభినందిస్తున్న కళాశాల యాజమాన్యం

విజేతలకు అభినందనలు

ప్రజాశక్తి - వేటపాలెం

సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ విద్యార్థులు గుంటూరు విజ్ఞాన్ కళాశాలలో నిర్వహించిన జాతీయ స్థాయి యూత్ పెస్టివల్ వాలీబాల్ పోటీలలో విన్నర్స్ నిలిచినట్లు కళాశాల సెక్రటరీ వనమా రామకష్ణారావు, కళాశాల కరస్పాండెంట్ ఎస్. లక్ష్మణరావు తెలిపారు. ఈ పోటీల్లో మొత్తం 48 జట్లు పోటీపడినట్లు వారు తెలిపారు. సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ జట్టు , అమరావతిఎస్ఆర్ఎం యూనివర్సిటీ. అమరావతి జట్టుపై ఫైనల్స్‌లో విజయం సాధించినట్లు కళాశాల ప్రధాన అధ్యాపకులు కె. జగదీష్ బాబు తెలిపారు. ఈ జట్టులో ఆర్.రమణ, జివిఆర్. తేజా రెడ్డి, కె. ఆండ్రూస్, జి. మైకేల్, కె. డాని, కె. సాయి కుమార్, రెంవంత్, వెంకట మణి కుమార్ పాల్గొన్నట్లు కళాశాల వ్యాయామ అధ్యాపకుడు అన్నం శ్రీనివాసరావు తెలిపారు.విజేతలకు గురువారం అభినందన సభ నిర్వహించారు. ఈ సభలో కళాశాల అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ శ్రీ ఆర్.వి.రమణ మూర్తి, సి. సుబ్బారావు, డైరక్టర్ (అక్రిడిటేషన్స్), వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

శ్రీనివాసులును సన్మానిస్తున్న ప్రిన్సిపల్, అధ్యాపకులు

పాలిటెక్నిక్ కళాశాల అధ్యాపకుడి ప్రతిభ

ప్రజాశక్తి- అద్దంకి

పట్టుదల ఉంటే ఏదైనా సాధ్యమేనని, ఐదు పదుల వయసు దాటినా జాతీయ స్థాయిలో పతకాలు సాధించవచ్చునని స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ అధ్యాపకుడు డాక్టర్ తాడికొండ శ్రీనివాసులు నిరూపించారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో సాధారణ శాఖాధిపతిగా పనిచేస్తున్న డాక్టర్ తాడికొండ శ్రీనివాసులు మాస్టర్స్ అథ్లెటిక్స్‌లో ప్రతిభ చూపి పతకాలు సాధించారు. ఈ నెల 6 నుంచి 8 వరకూ రాజస్తాన్‌లోని ఆళ్వార్ రాజ్ రిషి కళాశాల స్పోర్ట్స్ మైదానంలో నిర్వహించిన 44వ నేషనల్ మాస్టర్ అథ్లెటిక్స్ ఓపెన్ ఛాంపియన్ చిఫ్ - 2025 పోటీల్లో ఆంధ్రప్రదేశ్ తరపున పాల్గొని 10000 మీటర్ల పరుగు పందెంలో పాల్గొని తృతీయ స్థానంలో నిలిచి కాంస్య పతకం సాధించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్, సహచర సిబ్బంది, శ్రీనివాసులును అభినందించారు.

కంపోస్టు తయారీపై అవగాహన

ప్రజాశక్తి - రేపల్లె

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం అందరి బాధ్యత అని ప్రిన్సిపాల్ డాక్టర్ టిసి. రవి చంద్రకుమార్ తెలిపారు. స్థానిక ఎబిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో భాగంగా కంపోస్టింగ్ ఆర్గానిక్ వేస్ట్ అనే అంశంపై గురువారం వర్క్ షాపు నిర్వహించారు. ఈ సందర్భంగా రవిచంద్రకుమార్ మాట్లాడుతూ ఇళ్లలో ఉత్పత్తవుతున్న తడి, పొడి చెత్తలను వేరు చేసి హోంకంపోస్టు తయారు చేయడం అలవర్చుకోవాలన్నారు. విద్యార్థులు ఇంట్లో వెలువడే చెత్తను తడి, పొడి చెత్త వేరు చేసి సేకరించాలన్నారు. ప్లాస్టిక్ సంచుల వినయోగాన్ని విడనాడి గుడ్డ సంచులను ఉపయోగించాలన్నారు. గహ వ్యర్థ్యాలను గహం వద్ద ఉపయోగకరంగా మార్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బి.కోటేశ్వరరావు, కె. బాలగురవయ్య,ఎం. దాసు, సిహెచ్. చిట్టి బాబు,డాక్టర్ ఎం. బుజ్జి బాబు, కె.ప్రసన్న కుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పిడిఎఫ్ నేత లక్ష్మణరావును గెలిపించాలి

గ్రామాల్లో కరపత్ర ప్రచారం

ప్రజాశక్తి- భట్టిప్రోలు

నిరంతం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి ఉద్యమించే పిడిఎఫ్ నేత కెఎస్.లక్ష్మణరావును గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ గెలిపించాలని సిఐటియు మండల కార్యదర్శి జి. సుధాకర్ కోరారు. లక్ష్మణారావును గెలిపించాలని ఐలవరం, భట్టిప్రోలు గ్రామాల్లో కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ నిస్వార్ధపరుడు, ప్రజా నాయకుడు ఉపాధ్యాయ నిరుద్యోగ సమస్యలపై నిరంతరం పోరాడే వ్యక్తి లక్ష్మణరావు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు మురుగుడు సత్యనారాయణ, చేనేత సంఘం నాయకుడు దీపాల సత్యనారాయణ, కౌలు రైతు సంఘం నాయకుడు జి.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

గాయత్రిని సన్మానిస్తున్న కళాశాల యాజమాన్యం

గాయత్రికి బంగారు పతకం

ప్రజాశక్తి - నరం

స్థానిక శ్రీ వెలగపూడి రామకష్ణ స్మారక కళాశాల బిసిఎ ద్వితీయ సంవత్సరం చదువుతున్న నాగిడి గాయత్రి 38వ జాతీయ క్రీడలలో ప్రతిభ చూపి బంగారు పతకం సాధించింది. విజేతకు గురువారం అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండ్ వల్లభనేని బుచ్చయ్య చౌదరి, కళాశాల ఆర్‌టిఇఐ సొసైటీ ట్రెజరర్ జి.వెంకటేశ్వరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరికష్ణ మాట్లాడుతూ తమ విద్యార్థిని జాతీయ స్థాయిలో బంగారు పతకం సాధించి తమ కళాశాలకు మంచి పేరు తీసుకురావడం అభినందనీయమని తెలిపారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చియ్య చౌదరి మాట్లాడుతూ తమ విద్యార్థిని జాతీయస్థాయిలో బంగారు పతకం సాధించడం ఎంతో గర్వంగా ఉందన్నారు. ఈ సందర్భంగా రూ.50,000 ఆర్థిక సాయాన్ని అందజేశారు. కళాశాల మేనేజ్మెంట్ ఎప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. కళాశాల ఆర్‌టిఇఐ సొసైటీ ట్రెజరర్ జి.వెంకటేశ్వర్రావు మాట్లాడుతూ జాతీయ స్థాయి నుంచి ఇంటర్నేషనల్ స్థాయికి ఎదిగి కళాశాల పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలన్నారు. రూ. 10,000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమానికి కళాశాల ఎకడమిక్ డైరెక్టర్ వివి.వెంకటేశ్వరరావు, పి.శ్రీనివాసరావు, కళాశాల సూపరిండెంట్ అమరేష్ రెడ్డి, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - చీరాల

రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు గ్రూపులకు అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివద్ధి చెందాలని డిఆర్‌డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.పద్మ తెలిపారు. మండల పరిధిలోని విఒ ఇసి సభ్యులకు ఎపిఎం మధుసూదన్ రావు ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విజన్ బిల్డింగ్ అవగాహన కల్పిస్తూ గ్రామ సంఘ అధ్యక్షులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ డైరెక్టర్ పద్మ మాట్లాడుతూ పొదుపు సంఘాల ద్వారా ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్వయం ఉపాధి, చేతి వృత్తిల వారికి బ్యాంకుల ద్వారా సబ్సిడీ రుణాలను ప్రభుత్వం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సద్వినియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధి సాధించాలన్నారు. తద్వారా కుటుంబానికి ఆసరాగా నిలవాలని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో గ్రామ సంఘ అధ్యక్షులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జ్యోతయ్యకు ఘన నివాళి

ప్రజాశక్తి-అద్దంకి

సంఘ సేవకులు పంతంగి జ్యోతయ్య సంస్మరణ సభ సంగీత సాహిత్య, కళా సేవా రంగాల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ సేవకులు జ్యోతయ్య చిత్రపటానికి సంఘాల ప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి గాడేపల్లి దివాకర్ దత్తు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మాజీ సైనికులు, యోగా గురువు సిహెచ్. శేషారెడ్డి మాట్లాడుతూ సైనిక రంగంలో దేశ సేవ చేసి అనంతరం సమాజసేవకు అంకితమైన వ్యక్తి జ్యోతయ్య అని తెలిపారు. ఆయన గురించి ఎంత చెప్పే నా తక్కువేనని పేర్కొన్నారు. దివాకర్ దత్తు మాట్లాడుతూ జ్యోతయ్య తన సేవలతో పేదల హదయాల్లో వెలుగులు నింపి వారి మదిలో చిరస్థాయిగా గుర్తుండి పోయారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బిఐ విశ్రాంత ఉద్యోగి తాళ్లూరు వెంకటసుబ్బయ్య, నందమూరి కళాపరిషత్తు అధ్యక్షుడు మన్నం త్రిమూర్తులు, రోటరీ క్లబ్ అధ్యక్షుడు చప్పిడి వీరయ్య, మేదరమెట్ల భద్రయ్య, మల్లాదిశ్రీనివాసరావు, చుండూరు మురళి సుధాకర్ రావు, ఎస్‌కె. రఫీ, కావూరి రఘుచంద్, మస్తాన్ రావు, పంతంగి ఆంజనేయులు, శేషగిరిరావు, ధనుంజయ రావు, దీపిక, భార్గవి, భువనేశ్వరి, చిన్న మురళి కష్ణ, అద్దంకి లేవి ప్రసాద్, అంజద్ బాషా, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

జ్యోతయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

గ్రామాల్లో డిఎల్‌పిఒ పర్యటన

ప్రజాశక్తి- చెరుకుపల్లి

పంచాయతీల్లో స్వచ్ఛత దివస్ కార్యక్రమాన్ని సక్రమంగా అమలు చేయాలని డిఎల్‌పిఒ శ్రీనివాసన్ పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. చెరుకుపల్లి మండల పరిధిలోని పలు గ్రామాలలో డిఎల్‌పిఒ గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం పరిశీలించి కార్యదర్శులకు, సర్పంచులకు పలు సూచనలు చేశారు. ప్రతినెలా మూడో శనివారం స్వచ్ఛత దివస్ కార్యక్రమాన్ని అమలు చేయాలన్నారు. ఈనెల 15 నాటికి చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఈవూరి విజయబాబు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమాన్ని జయప్రదం చేయాలి

సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు

మాట్లాడుతున్న కంకణాల ఆంజనేయులు

ప్రజాశక్తి-కొండపి

వ్యవసాయ రంగాన్ని, గ్రామీణ పేదలను విస్మరించి కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను దోచిపెట్టే బడ్జెట్‌ను నిరసిస్తూ ఫిబ్రవరి 14 నుంచి 20వ తేదీ వరకు జరిగే ఉద్యమాల్లో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు పిలుపునిచ్చారు. స్థానిక ఎంఎస్ విజ్ఞాన కేంద్రంలో గురువారం సిపిఎం మండల కమిటీ సమావేశం లక్కేపోగు పరిశుద్ధ రావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ 50 లక్షల కోట్లతో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్లో 70 శాతానికి పైగా ఉన్న గ్రామీణ ప్రాంతాన్ని, వ్యవసాయ రంగాన్ని విస్మరించారన్నారు. గత బడ్జెట్లో 2.60 లక్షల కోట్లు కేటాయించి 1.90 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారని, 70 కోట్లు ప్రకటించి కూడా ఖర్చు పెట్టలేదని అన్నారు. కనీసం ఐదు లక్షల కోట్లు కేటాయిస్తే కానీ సంక్షోభంలో ఉన్న వ్యవసాయ రంగం బయటపడదని, కనీస మద్దతు ధరల చట్టం ఏర్పాటుకు అవకాశం ఉంటుందని మేధావులు కోరుతుంటే కేవలం ఒక లక్ష 27,000 కోట్లు కేటాయించారని అన్నారు. ఎరువులపై సబ్సిడీని 3500 కోట్లు కోతకోశారని అన్నారు. అంతు పట్టని వ్యాధులతో ప్రజలు తీవ్రమైన అనారోగ్యాలకు గురవుతుంటే ఆరోగ్య రంగానికి ఐదు లక్షల కోట్లు కేటాయించాలని నిపుణులు కోరుతుంటే కేవలం 98 వేల కోట్లు మాత్రమే కేటాయించారని అన్నారు. గ్యాస్ సబ్సిడీ 2600 కోట్లు తగ్గించారని అన్నారు. గ్రామీణ పేదల జీవన ప్రమాణాలు మెరుగుదలకు ఎంతో కొంత ఉపయోగపడుతున్న పథకాల పట్ల ప్రభుత్వం అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని మండిపడ్డారు. ఒకవైపు పేదల మీద, గ్రామీణ ప్రజల మీద భారాలు మోపుతూ, మరొకవైపు కార్పొరేట్ పనులు తగ్గించారని, సంపద మీద పన్నులు విస్మరించారని అన్నారు. వీటిని పెంచితే దేశ ఆర్థిక వ్యవస్థ సంక్షోభం నుంచి బయటపడుతుందని అన్నారు. అందుకే ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చేందుకు, ప్రజ అనుకూల బడ్జెట్ కోసం జరిగే ఆందోళనలో ప్రజలు విరివిగా పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కేజీ మస్తాన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 24న బడ్జెట్ ప్రవేశపెట్టబోతున్నదని అందులో ఎన్నికలకు ముందుగా ప్రభుత్వం ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల అమలుకు నిధులు కేటాయించాలని కోరారు. వెనకబడి ఉన్న ప్రకాశం జిల్లా అభివృద్ధికి, ప్రాజెక్టుల నిర్మాణానికి నిధులు ప్రత్యేకంగా కేటాయించాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి మల్లెల కొండయ్య, మండల నాయకులు అంగలకుర్తి బ్రహ్మయ్య, మల్లెల చిన్న పేతురు, గడ్డం వందనం, వి.రూబెన్, ఎం.పెద్దపేతురు తదితరులు పాల్గొన్నారు.

చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే విజయ్ కుమార్

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-చీమకుర్తి

సంతనూతలపాడు ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్ గురువారం మండలంలో విస్తృతంగా పర్యటించారు. ఆయా గ్రామాలలో మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను బాధితుల ఇళ్లకు స్వయంగా వెళ్లి పంపిణీ చేశారు. చండ్రపాడులో తిరగబత్తిన హైమావతికి రూ.59,780, నెకునంబాడులో బి.యాకోబుకు రూ.57,878, పి.నాయుడుపాలెంలో ధర్నాసి వెంకటేష్‌కు రూ.45 వేలు, పాటిమీద పాలెంలో బిరుదుల లింగయ్యకు రూ.99 వేలు, క్రిష్ణిపాటి నాగేంద్రకు రూ.45 వేలు, ఇసుక వాగు సెంటర్లోని వై.నాగేశ్వరరావుకు రూ.37 వేలు, బి.అశోక్ బ్రహ్మకు రూ.37,213, పులికొండలోని మారబోయిన భార్గవికి రూ.7,36,000, ఎస్.రవికుమార్‌కు రూ.36,725, నిప్పటపాడులో మువ్వా వెంకటేశ్వరరావుకు రూ.61,250, దేవరపాలెంలో సోమ గురువయ్యకు రూ.40,013, సిహెచ్ అనూషకు రూ.66,900 చెక్కులను అందజేశారు. పులికొండ, గుడిపాడులో గోకులం షెడ్లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మన్నం ప్రసాదు, గొట్టిపాటి రాఘవరావు, గొల్లపూడి సుబ్బారావు, ఉన్నం సుబ్బారావు, గాలి వెంకటసుబ్బయ్య, ఇస్తర్ల ఏడుకొండలు, జనసేన నాయకులు తాతినేని రాము, చందు, బ్రహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమీకృత వ్యవసాయ క్లస్టర్‌పై అవగాహన

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

సమీకృత వ్యవసాయ క్లస్టర్ ద్వారా మహిళా రైతు కుటుంబాలకు జీవనోపాధి కల్పించడానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని డిఆర్‌డిఏ వెలుగు ప్రాజెక్టు మేనేజరు పి.డేవిడ్ పేర్కొన్నారు. గురువారం నాగులుప్పలపాడులోని వెలుగు కార్యాలయంలో సమీకృత వ్యవసాయ క్లస్టర్‌పై అవగాహన కార్యక్రమం ఏపిఎం నరేంద్రకుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా డేవిడ్ మాట్లాడుతూ సమీకృత వ్యవసాయ క్లస్టర్ పథకం క్రింద నాగులుప్పలపాడు, అమ్మనబ్రోలు గ్రామాలను ఎంపిక చేయడం జరిగిందన్నారు. తద్వారా ఆయాగ్రామాల్లో రైతు ఉత్పత్తిదారుల సంఘాల ద్వార మహిళా రైతులకు కనీసం ఐదు గురుకి తగ్గకుండా జీవనోపాధి కల్పించడమే ఈ క్లస్టర్ ప్రధాన ఉద్దేశ్యమన్నారు. ప్రతి కుటుంబానికి సేవలలందించడం జరుగుతుందన్నారు

రాజోలపాడును సందర్శించిన ఎంపీడీవో

ప్రజాశక్తి-పొన్నలూరు

మండలంలోని రాజోలపాడు గ్రామ పంచాయతీని గురువారం ఎంపీడీవో డాక్టర్ సుజాత సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పొన్నలూరు మండలంలో రాజోలుపాడు, పెద్దవెంకన్నపాలెం పంచాయతీలు ప్రధాన మంత్రి ఆదర్శ గ్రామ యోజన క్రింద ఎంపికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమం సర్పంచ్ మార్తాల వెంకటేశ్వర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. గ్రామంలోని అభివృద్ధి పనులపై సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పిల్లి ఘక్రవర్తి, యర్రా రెడ్డి, పిల్లి రమణా రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు రమణమ్మ, సుబ్రహ్మణ్యం, సచివాలం సిబ్బంది, ఎన్సీ కాలనీ ప్రజలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-చీమకుర్తి

స్థానిక డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలలో రానున్న విద్యా సంవత్సరానికి ఐదో తరగతి, జూనియర్ ఇంటర్ ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఫ్లారెన్స్ పేర్కొన్నారు. మార్చి ఆరో తేదీలోపు దరఖాస్తులను సమర్పించుకోవాలని తెలిపారు. ఏప్రిల్ 6వ తేదీన ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు. ఇతర వివరాల కోసం పాఠశాలను సంప్రదించాలని కోరారు.

పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

డీఈవో కిరణ్ కుమార్

మాట్లాడుతున్న డీఈవో కిరణ్ కుమార్

ప్రజాశక్తి-చీమకుర్తి

పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.కిరణ్ కుమార్ అన్నారు. గురువారం ఆయన ఎంఈఓలు డివియల్ నరసింహారావు, కె.శివాజీలతో కలిసి మండలంలోని గోనుగుంట ఉన్నత పాఠశాల, చీమకుర్తి బాలికల ఉన్నత పాఠశాలలను సందర్శించారు. గోనుగుంట పాఠశాలలో స్టడీ అవర్స్‌ను తనిఖీ చేశారు. అసెంబ్లీ కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి వారిని జిల్లా స్థాయి పోటీలకు పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. పాఠశాలలో అమలవుతున్న ప్రభుత్వ పథకాలు, ఉపాధ్యాయులు తీసుకుంటున్న చర్యలు, విద్యా ఫలితాలు ఆయన తెలుసుకొని ఉపాధ్యాయులను అభినందించారు. అనంతరం స్థానిక ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశాలను విజయవంతం చేయాలని పేర్కొన్నారు. సమావేశాలకు అవసరమైన ఏర్పాట్లను క్లస్టర్ చైర్మన్లు మరియు ఎంఈఓలు పర్యవేక్షించాలన్నారు. ఈ కార్యక్రమాలలో ఎంఈవో-1 డివిఎల్ నరసింహారావు, ఎంఈవో-2 కె.శివాజీ, గోనుగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు సోమ శ్రీనివాసరావు, బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వీరస్వామి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టంగుటూరు: పదో తరగతి పరీక్షల్లో నూరుశాతం ఉత్తీర్ణత సాధించాలని ఉప విద్యాశాఖాధికారి ఏ.చంద్రమౌళీశ్వర్ అన్నారు. గురువారం తూర్పునాయుడుపాలెం ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించారు. విద్యార్థుల పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్‌ను పరిశీలించారు. బోధన, సిబ్బంది పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాల వాతావరణాన్ని చాలా చక్కగా ఏర్పాటు చేసినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎన్‌వి సుధారాణిని అభినందించారు. మధ్యాహ్నం భోజనం పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మాధురి, జ్యోతి, సురేష్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఎస్పీకి డ్రోన్‌ను అందజేస్తున్న దృశ్యం

డ్రోన్ కెమెరా అందజేత

ప్రజాశక్తి-కొండపి

ఎస్పీ పిలుపు మేరకు కొండేపి మండలంలోని ప్రైవేట్ స్కూల్స్ సహకారంతో గురువారం జిల్లా ఎస్పీకి డ్రోన్ కెమెరాలు అందచేశారు. ఒంగోలులోని ఎస్పీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ప్రైవేటు పాఠశాలల యజమానులు ఎస్పీని కలిసి డ్రోన్ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నేరాల నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల కట్టడి మరియు ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ తెలిపారు. సామాజిక బాధ్యత, సేవా స్ఫూర్తితో పోలీస్ శాఖకు డ్రోన్‌ను బహూకరించడం అభినందనీయమని జిల్లా ఎస్పీ పోలీస్ శాఖ తరుపున దాతలకు కతజ్ఞతలు తెలిపారు. డ్రోన్‌లను ఆయా పోలీస్ స్టేషన్ అధికారులకు జిల్లా ఎస్పీ అందచేశారు. ఈ కార్యక్రమంలో కనిగిరి ఎస్‌డిపిఓ, కొండపి సిఐ జి.సోమశేఖర్, ఎస్ఐ ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి

డిప్యూటీ కలెక్టర్ విజయ జ్యోతి కుమారి

రికార్డులు పరిశీలిస్తున్న డిప్యూటీ కలెక్టర్

ప్రజాశక్తి-పొన్నలూరు

రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని డిప్యూటీ కలెక్టర్ విజయ జ్యోతి కుమారి సిబ్బందిని ఆదేశించారు. పొన్నలూరు తహశీల్దార్ కార్యాలయాన్ని గురువారం ఆమె సందర్శించారు. వీఆర్వోలు, విలేజ్ సర్వేయర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కలెక్టర్ మాట్లాడుతూ సదస్సుల్లో వచ్చిన 152 అర్జీలలో పరిష్కరించిన 120 దరఖాస్తులకు సంబంధించిన వివరాలను ఆడిట్ నిర్వహించినట్లు తెలిపారు. మిగిలిన 32 దరఖాస్తులను త్వరగా పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలన్నారు. మండలంలోని పచ్చవ, బాల గోపాలపురం గ్రామంలో జరుగుతున్న రీసర్వే కార్యక్రమాన్ని పరిశీలించారు. ఇతర రీసర్వే సంబంధిత రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వి.పుల్లారావు, డిప్యూటీ తహశీల్దార్ ఎం.స్రవంతి, రీసర్వే డిప్యూటీ తహశీల్దార్ కె.వెంకటేశ్వరరావు, మండల సర్వేయర్ కె.రమేష్ చంద్ర, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కె.నరసయ్య, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కొండపి: కొండపి మండలంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు వచ్చిన అర్జీలు వెంటనే పరిష్కరించాలని ఒంగోలు ఆర్‌డీవో కె.లక్ష్మీప్రసన్న తహశీల్దారుకు, సిబ్బందికి సూచించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో గురువారం ఆర్డీవో రికార్డులు పరిశీలించి అధికారులతో మాట్లాడారు. కొండపి తహశీల్దార్ కార్యాలయంలో వీఆర్వోలు, సర్వేయర్లతో సమావేశం నిర్వహించారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన అర్జీలకు సంబంధించిన పరిష్కారాన్ని ఆడిట్ చేశారు. అదేవిధంగా మండలంలోని సిప బి కంద్రిక గ్రామంలో జరుగుతున్న రీసర్వే కార్యక్రమాన్ని, రైతులకు ఇస్తున్న నోటీసులు, ఇతర రీసర్వే సంబంధిత రికార్డులను పరిశీలించారు. అదేవిధంగా మ్యుటేషన్ల సంబంధిత ఫైళ్ల ఆడిట్ చేసి, వీఆర్వోలకి విఎస్‌లకి సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మురళి మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులకు మండలంలో 299 అర్జీలు వచ్చాయని, వాటిలో ఇప్పటివరకు 207 అర్జీలు పరిష్కరించడం జరిగిందన్నారు. సిఏబి కంద్రిక గ్రామంలో 670 ఎకరాలలో రీసర్వే నిర్వహిస్తున్నామని అందులో 355 ఎకరాలు రీసర్వే చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ రాజు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సరోజినీ నాయుడు స్ఫూర్తితో పనిచేయాలి

మంత్రి స్వామి జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

ప్రజాశక్తి-టంగుటూరు

భారతదేశపు తొలి మహిళా గవర్నర్ సరోజినీ నాయుడు స్ఫూర్తితో మహిళలు అభివృద్ధి సాధించాలని మంత్రి స్వామి అన్నారు. గురువారం సరోజినీ నాయుడు జయంతి సందర్భంగా రాష్ట్ర మహిళలకు ఆయన జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సమాజంలో మహిళలకు సమాన అవకాశాలు, స్వేచ్ఛ, సాధికారతను కల్పించడమే లక్ష్యంగా జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటామన్నారు.

అభివృద్ధికి కృషి చేయాలి: ఎంపిపి

మాట్లాడుతున్న ఎంపిపి గొల్లపాటి సుధారాణి

ప్రజాశక్తి-దర్శి

ప్రజాప్రతినిధులు, అధికారులు మండల అభివృద్ధికి కృషి చేయాలని ఎంపిపి గొల్లపాటి సుధారాణి అన్నారు. స్థానిక మండల ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశానికి అధ్యక్షత వహించిన ఆమె అధికారులు, ప్రజాప్రతినిధులను ఉద్దేశించి మాట్లాడారు. మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం గురువారం నిర్వహించారు. అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని, గ్రామాలు అభివృద్ధి చేయాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు మాట్లాడారు. ఎంపిడిఒ కృష్ణమూర్తి మాట్లాడుతూ సభ్యులందరూ సమావేశాలకు హాజరుకావాలని కోరారు. గణేశ్వరపురంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ కావాలని అధికారులకు ఎన్ని సార్లు విన్నవించుకున్న పట్టించుకోలేదని సభలో సభ్యులు ప్రస్తావించారు. అక్కడే ఉన్న విద్యుత్ ఎఈ వేణుగోపాలు త్వరలో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంఇఒ కాకర్ల రఘురామయ్య, ఏఇలు వేణుగోపాల్, రఫీ, వెంకటేశ్వరరావు, చైతన్య, సిడిపిఒ సిహెచ్ భారతి, ఎఎస్‌డబ్ల్యుఒ రబియాబేగం, ఏపిఎం సుల్తాన్‌రజియా, ఆర్‌టిసి సిఐ ధనలక్ష్మి, ఎఒ బాలకృష్ణనాయక్, డాక్టర్ బసవయ్య, రవి, అధికారులు, ఎంపిటిసిలు, సర్పంచులు పాల్గొన్నారు.

'లెప్రసీ' రోగులకు వైద్యపరీక్షలు

కుష్టి వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం పంపిణీ చేస్తున్న తహశీల్దార్

ప్రజాశక్తి-దర్శి

మానవత సంస్థ ఆధ్వర్యంలో 20మంది పేద లెప్రసీ రోగ గ్రస్తులకు పౌష్టిక ఆహారం, దుప్పట్లు, మందులు పంపిణీ చేశారు. తహశీల్దార్ శ్రావణ్‌కుమార్, మల్లారెడ్డి హాస్పిటల్ అధినేత డాక్టర్ మల్లారెడ్డి, మున్సిపల్ కమీషనర్ మహేష్, మానవత సంస్థ చైర్మన్ దేవతి వరప్రసాద్, మానవత సంస్థ మెడికల్ విభాగం డైరెక్టర్ ఎన్‌వి సుబ్బారెడ్డి మాట్లాడారు. సంస్థ కన్వీనర్ శ్రీనివాసరెడ్డి, అధ్యక్షులు ధనిరెడ్డి వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి అడపాల గణేష్, డైరెక్టర్లు వివేకానంద స్కూల్ రామాంజ నేయులు, రిటైర్డ్ టీచర్ ఎస్ఎస్ సిహెచ్ సుబ్బారావు మాట్లాడుతూ మానవత సంస్థ చేస్తున్న కార్యక్రమాలను, సంస్థ ప్రతినిధులను, సంస్థకు సహకరిస్తున్న దాతలను అభినందించారు. సంస్థకు తమవంతు సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు. డాక్టర్ మల్లారెడ్డి మాట్లాడుతూ మానవత సంస్థ చేస్తున్న కార్యక్రమాలను ప్రశంశించారు. కమిషనర్ మాట్లాడుతూ మానవత సంస్థ ఎన్నో కార్యక్రమాలు చేయాలని కోరారు. సంస్థ చైర్మన్ మాట్లాడుతూ సంస్థ దాతల సహకారంతో అనేక కార్యక్రమాలు చేస్తుందన్నారు. సహకరించిన దాతలకు, నిర్వహణకు పాఠశాల ప్రాంగణం ఇచ్చిన యాజమాన్యంకు ధన్యవాదాలు తెలిపారు.

బాలికల చదువును ప్రోత్సహించడమే లక్ష్యం

బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంపై అవగాహన కల్పిస్తున్న నరేష్‌రెడ్డి

ప్రజాశక్తి-సిఎస్.పురం

ఆడపిల్లల్లో రక్షణతో పాటు విద్యను ప్రోత్సహించడమే బేటి బచావో బేటి పడావో కార్యక్రమం ఉద్దేశమని హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ జిల్లా అడ్వైజర్ ముత్యాల నరేష్‌రెడ్డి తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు కె తిరుపాల్‌రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక కస్తూర్బాగాంధీ బాలిక విద్యాలయంలో భేటీ బచావో బేటి పడావో కార్యక్రమం గురువారం నిర్వహించారు. పాఠశాల్లో చదువుతున్న విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ ఉద్యమం ప్రధాన లక్ష్యం క్షీణిస్తున్న పిల్లల లింగ నిష్పత్తి, లింగ సమానత్వం, ఆడపిల్లల మనుగడ సాధికారతవైపు నిరంతర పురోగతిని సాధించడం లక్ష్యాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన అత్యంత ప్రభావవంతమైన సామాజిక కార్యక్రమాల్లో ఈ ఉద్యమం ఒకటిగా పేరుగాంచిందని అన్నారు. ఆడపిల్లలకు సుకన్య సమృద్ధి యోజన పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిందని అన్నారు. లింగ అడ్డంకులు పక్షపాతాన్ని అధిగమించడంపై ఈ ఉద్యమం దృష్టి సాధించినట్లు తెలిపారు. ఆడపిల్లలకు విద్యా అవకాశాలు ఉండే విధంగా మార్గం సుగమం చేసిందని వివరించారు. ఆడపిల్లల సంరక్షణకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో కేజీబీవీ పాఠశాల ఉపాధ్యాయినులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

రైతులు విశిష్ట సంఖ్య నమోదు చేసుకోవాలి

రైతులతో మాట్లాడుతున్న తాళ్లూరు ఎఓ ప్రసాదరావు

ప్రజాశక్తి-తాళ్ళూరు

మండలంలోని లక్కవరం గ్రామంలోని రైతులకు వ్యవసాయశాఖ అధికారి బి ప్రసాదరావు ప్రభుత్వ పథకాలపై గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రకాల పథకాలకు ఆధార్ ఎంత అవసరమో అదే విధంగా వ్యవసాయశాఖ అనుబంధ శాఖల పథకాల అమలుకు రైతు విశిష్ట సంఖ్య ప్రమాణికమని వివరించారు. రైతులు సత్వరమే విశిష్ట సంఖ్య నమోదు చేయించుకోవాలని అన్నారు. ప్రభుత్వ రాయితీలు పొందాలన్నారు. కార్యక్రమంలో విఎఎ వీరాంజనేయులు, రైతులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలిస్తున్న ఎంపిడిఒ డి ఈశ్వరమ్మ

మధ్యాహ్న భోజనం పరిశీలన

ప్రజాశక్తి-కొనకనమిట్ల

మండలంలోని నాగంపల్లి ప్రాథమికోన్నత పాఠశాల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని ఎంపిడిఒ డి ఈశ్వరమ్మ, ఎంపిటిసి కొండ్రు వెంకటేశ్వర్లు గురువారం తనిఖీ చేశారు. విద్యార్థులకు ఏర్పాటు చేసిన అన్నం, కూరలను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి అక్కడే భోజనం చేశారు. రోజువారి మెను గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కొద్దిసేపు ఉపాధ్యాయురాలుగా వ్యవహరించి విద్యార్థులతోటి పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. అనంతరం ఎంపిడిఒ మాట్లాడుతూ ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు మీ మీద ఎంతో ఆశపెట్టుకొని కూలి, నాలి చేసుకొని కష్టపడి మిమ్మల్ని చదివిస్తున్నారని అన్నారు. సెల్‌ఫోన్, టీవీలకు దూరంగా ఉండాలని అన్నారు. కష్టపడి చదివి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి గుర్తింపు తీసుకురావాలని అన్నారు. ఉపాధ్యాయులు పాఠశాలకు సమయానికి వస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఆమెతోపాటు చినమనగుండం ఎంపిటిసి కొండ్రు వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి కృష్ణ పాల్గొన్నారు.

హృదయ రక్ష ఇంజక్షన్‌ను విడుదల చేస్తున్న వైద్యులు

ప్రభుత్వ వైద్యశాలలో హృదయ రక్ష ఇంజక్షన్

ప్రజాశక్తి-దర్శి

హృదయ రక్ష ఇంజక్షన్ ప్రభుత్వ వైద్యశాలలో అందుబాటులో ఉంటుందని వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ సుమన్ తెలిపారు. వైద్యులతో కలిసి రూ.45వేల విలువ కలిగిన హృదయ రక్ష ఇంజక్షన్ (టెన్ క్టే ఫ్లస్ ఇంజక్షన్) స్థానిక వైద్యశాలలో గురువారం విడుదల చేశారు. ఈ ఇంజక్షన్ అందుబాటులో ఉందని, అది ఉచితంగా ఆసుపత్రిలో అవసరమైన వారికి అత్యవసర పరిస్థితుల్లో వేస్తామని అన్నారు. ఎవరికైనా చాతి నొప్పి, ఎడమ భుజం లాగటం, తకస్మాత్తుగా ఆయాసం రావడం వంటి లక్షణాలు ఉంటే గంటలోపు వస్తే ఈ ఇంజక్షన్ వేస్తే వెంటనే తగ్గిపోయే అవకాశాలు ఉన్నట్లు ఆయన తెలిపారు. గుండెపోటు వలన ఎంతో మంది చనిపోతున్నారని, ప్రభుత్వం ద్వారా ఈ ఇంజక్షన్ స్థానిక ఆసుపత్రిలో అందుబాటులో ఉంచినట్లు డాక్టర్ సుమన్ తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.

పోస్టాఫీసుల్లో ఖాళీల భర్తీకి నోటిఫికేషన్

ప్రజాశక్తి - సిఎస్ పురం రూరల్

మండలంలోని అనికాలపల్లి, ఏ కొత్తపల్లి గ్రామాల్లోని పోస్టాఫీసుల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసేందుకు పోస్టల్ అధికారులు నోటిఫికేషన్ విడుదల చేశారు. అనికాలపల్లిలో బ్రాంచ్ పోస్ట్ మాస్టర్, ఏ కొత్తపల్లిలో అసిస్టెంట్ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. 10వ తరగతి పాసై కంప్యూటర్లో నైపుణ్యం కలిగిన 18 నుండి 40ఏళ్లలోపు వయస్సు కలిగిన అభ్యర్థులు మార్చి 3లోపు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించారు. https//indiapostgdsonline. gov. in అనే వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

ఆశీర్వదిస్తున్న డాక్టర్ కడియాల లలితసాగర్

వివాహ వేడుకల్లో లలిత్‌సాగర్

ప్రజాశక్తి-దర్శి

మండలంలోని తూర్పువీరయపాలెంలో మధుమంచి వారి వివాహానికి టిడిపి యువనాయకులు డాక్టర్ కడియాల లలితసాగర్ హాజరై వధూ, వరులు చంద్రశేఖర్, అక్షయను ఆశీర్వాదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. వారితో పాటు మాజీ శాసన సభ్యులు నారపుశెట్టి పాపారావు, నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

వివాహ వేడుకలకు హాజరైన మాజీ ఎంఎల్ఎ బాబురావు

వివాహ వేడుకలో మాజీ ఎమ్మెల్యే కదిరి

ప్రజాశక్తి-సిఎస్.పురం

మండలంలోని కోవిలంపాడు గ్రామానికి చెందిన దొనపాటి చెన్నారెడ్డి కుమారుడు నవీన్ కుమార్‌రెడ్డి, యోగితారెడ్డి వివాహ వేడుక బుధవారం రాత్రి జరిగింది. ఈ వివాహ వేడుకలో కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు హాజరై నూతన వధూ, వరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు.

పనులు పర్యవేక్షిస్తున్న సర్పంచి పాలూరి లక్ష్మీవెంకటేశ్వర్లు

గనివెనపాడులో పారిశుధ్య పనులు

ప్రజాశక్తి-కొనకనమిట్ల

మండలంలోని గనివెనపాడులో పారిశుద్ధ్య పనులను సర్పంచ్ పాలూరి లక్ష్మీ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గురువారం కూలీలతో చేపట్టారు. ఎస్సీ కాలనీతోపాటు ప్రధాన రహదారుల వెంబడి పేరుకుపో యిన చెత్తను తొలగిస్తున్నారు. మినీ ట్యాంకులు, చేతిపంపుల వద్ద ఉన్న మురికినీ తొలగించి గుంటలు పూడ్చివేయించారు. ఆ ప్రాంతంలో బ్లీచింగ్ పౌడర్‌ను చల్లించారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చిచెట్లను గతంలో తొలగించినట్లు సర్పంచ్ తెలిపారు. అక్కడక్కడ వీధిలైట్లు మరమ్మత్తులకు గురయ్యాయని, వాటి స్థానంలో కొత్త లైట్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పంచాయతీ నిధులతో సంబంధం లేకుండా గ్రామ అభివృద్ధికి పాటుపడుతానని, గ్రామస్తులు తనపై ఎంతో నమ్మకంతో గెలిపించారని అన్నారు. ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని సర్పంచ్ పాలూరి లక్ష్మీ వెంకటేశ్వర్లు కోరారు.

తెలుగు రైతు మండల అధ్యక్షులు మృతి

ప్రజాశక్తి-సిఎస్.పురం

చిన్న గురవయ్య(70)

మండలంలోని కృష్ణమనాయనపల్లి గ్రామానికి చెందిన తెలుగు రైతు మండల అధ్యక్షులు తల బందుల చిన్నగురవయ్య(70) మృతి చెందారు. ఆయన అనారోగ్యంగా ఉండటంతో చికిత్స నిమిత్తం నెల్లూరు ప్రైవేట్ వైద్యశాలకు తరలించగా అక్కడ మృతి చెందారు. మృతదేహాన్ని గురువారం స్వగ్రామానికి తీసుకొచ్చారు. మండలంలోని పలువురు టిడిపి సీనియర్ నాయకులు ఆయన మృతదేహాన్ని పరామర్శించి నివాళులర్పించారు.

పిల్లల పోషణపై అవగాహన కల్పించాలి

ప్రజాశక్తి- భట్టిప్రోలు

అంగన్‌వాడీలు చిన్నపిల్లల పోషణపై తల్లులకు అవగాహన కల్పించాలని సిడిపిఒ విజయలక్ష్మి సూచించారు. మండల పరిధిలోని ఐలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంగన్‌వాడీలకు పోషణ బీ , పడాయి బీలపై మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సిడిపిఒ మాట్లాడుతూ అమృతలూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని భట్టిప్రోలు, పల్లికోన సెక్టార్ పరిధిలో అంగన్‌వాడీలకు ఆధార్ శీలా నవచేతన అనే అంశాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

కారంచేడు : మండల పరిధిలోని కొడవలి వారి పాలెం జడ్పీ హైస్కూల్‌లో అంగన్‌వాడీలకు ఆధ్వర్యంలో పోషణబీ, పడాయిబీపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఒ ఝాన్సీ, సూపర్‌వైజర్ హిమబిందు, హైస్కూల్ హెచ్ఎం ఉమామహేశ్వర రావు, పాల్గొన్నారు.

ఇంకొల్లు : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంగన్‌వాడీలకు పోషన్‌బీ, పడాయి బీపై శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఒ తిరుమల శెట్టి ఝాన్సీ, సూపర్ వైజర్లు, అంగన్‌వాడీలు తదితరులు పాల్గొన్నారు.

చిన్నగంజాం : అంగన్‌వాడీలకు పోషణ బీ, పడాయి బీపై మండల పరిధిలోని కడవకుదురు హైస్కూల్‌లో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంకొల్లు సిడిపిఒ టి. ఝాన్సీ మాట్లాడుతూ అంగన్‌వాడీలు చిన్నారుల పోషణపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు కుర్రా రామారావు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

భట్టిప్రోలులో మాట్లాడుతున్న సిడిపిఒ విజయలక్ష్మి

నిజాంపట్నం : అంగన్‌వాడీలు చిన్న పిల్లల పోషణపై తల్లులకు అవగాహన కల్పించాలని సిడిపిఒ అనసూయ తెలిపారు. నిజాంపట్నం పంచాయతీలోని గోకర్ణమట్టం యుపి స్కూల్, అడవులాదీవి జిల్లా పరిషత్ పాఠశాలలో అంగన్‌వాడీలకు పోషణ బీ, పడాయి బీపై మూడు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. .ఈ కార్యక్రమంలో ఎంఇఒ, సూపర్ వైజర్లు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

పర్చూరు : అంగన్‌వాడీలు చిన్నారుల పోషణపై వారి తల్లులకు అవగాహన కల్పించాలని సిడిపిఒ సుభద్ర తెలిపారు. స్థానిక వైఆర్ హైస్కూల్, ఎంపీపీ స్కూల్‌లో అంగన్‌వాడీలకు పోషణ బీ , పడాయిబీపై నిర్వహిస్తున్న మూడురోజుల శిక్షణా తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సిడిపిఒ మాట్లాడుతూఅంగన్‌వాడీలకు ఆధార్ శీలా నవచేతనఅనే అంశాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీలు తదితరులు పాల్గొన్నారు.

రేపల్లె : మహిళా అభివద్ధి, శిశు సం క్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ్ బీ కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయడానికి చర్యలు చేపట్టినట్లు సిడిపిఒ ఎం.సుచిత్ర తెలిపారు. స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం వద్ద పోషణ్ అభియాన్ కార్యక్ర మంపై సమీక్ష సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పోషణ్ అభియాన్ కార్యక్రమంపై రూపొందించిన కరపత్రాలు, వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

వేటపాలెం : అంగన్‌వాడీలు చిన్న పిల్లల పోషణపై వారికి తల్లులకు అవగాహన కల్పించాలని జిల్లా ఇన్‌ఛార్జి పీడీ ఉమా తెలిపారు. స్థానిక బాలికల హైస్కూల్ అంగన్‌వాడీలకు పోషణ బీ, పడాయి బీపై మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ అంగన్‌వాడీలకు ఆధార్ శీలా నవచేతన అనే అంశాలపై అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు పుష్పవల్లి, లీలావతి, డిఇఒ బ్రహ్మ రెడ్డి , అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

యద్దనపూడి : స్థానికి జెడ్‌పి ఉన్నత పాఠశాలలో అంగన్‌వాడీలకు పోషణ్ బీ పడాయి బీపై గురువారం శిక్షణా తరగతులు ప్రారంభించారు. ఈ శిక్షణా తరగతులు మూడు రోజులపాటు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ సూపర్ వైజర్ పౌష్టికాహార లోపాన్ని నివారించడానికి పిల్లలు, గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

మాజీ సిఎం జగన్‌మోహన్ రెడ్డితో ఎంపిపి దంపతులు

జగన్‌ను కలిసిన ఎంపిపి దంపతులు

ప్రజాశక్తి- భట్టిప్రోలు

మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధినేత వైఎస్. జగన్మోహన్ రెడ్డిని భట్టిప్రోలు ఎంపిపి డివి. లలిత కుమారి, మల్లేశ్వరరావు దంపతులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఉమ్మడి గుంటూరు జిల్లా ముఖ్య నేతలతో జగన్ మోహన్‌రెడ్డి గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి వేమూరు నియోజక వర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్ బాబు జగన్ మోహన్ రెడ్డికి ఎంపిపి లలిత దంపతులను పరిచయం చేశారు.

పంటలు పరిశీలన

ప్రజాశక్తి- సంతమాగులూరు

రైతులు పంటల్లో సరైన సమయంలో సస్యరక్షణ చర్యలు చేపడితే అధిక దిగుబడులు సాధించవచ్చని ఉద్యానవన శాఖాధికారి హనుమంతు నాయక్ తెలిపారు. మండల పరిధిలోని ఏల్చూరులో రైతులు సాగు చేసిన మిరప, బొప్పాయి పంటలను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు సూచనలు, సలహాలు చేశారు. అనంతరం హనుమంత్ నాయక్ మాట్లాడుతూ ప్రస్తుతం మిరప, బొప్పాయి పంటలో తామర పురుగు, కాయ కుళ్ళు, పూత రాలిపోవడం లాంటి సమస్యలను గుర్తించినట్లు తెలిపారు. తెగుళ్ల అరికట్టటానికి క్షేత్రస్థాయిలో పరిష్కార మార్గాలు, సస్యరక్షణ చర్యలు గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ కన్సల్టెంట్ విష్ణుమూర్తి, రైతు సేవా కేంద్రం సిబ్బంది గౌస్, సుమంత్, రైతులు పాల్గొన్నారు.

అమృతలూరు : అమృతలూరు గ్రామంలో రైతులు సాగు చేసిన మినుము, పెసర వేసిన పంట పొలాలను లాంఫం శాస్త్రవేత్తలు డాక్టర్ జె. సతీష్ , డాక్టర్ ఎన్. హరి సత్యనారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు అపరాల విత్తన ఉత్పత్తికై ఎంపిక చేసిన పొలాల్లో సాగు చేసిన ఎల్బీజీ 932, ఎల్బీజీ 648 రకాలను పరిశీలించి రైతులకు సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి లోకేశ్వరి, రైతులు కొత్తపల్లి శశిధర్, కే శ్రీకర్, గోపి పాల్గొన్నారు.

న్యాయ విజ్ఞాన సదస్సు

ప్రజాశక్తి - రేపల్లె

మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో గురువారం ఉచిత న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కరపత్రాలు పంపిణీ చేసి చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పారా లీగల్ వాలంటీర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ బాల్య వివాహాలు చేసినా, ప్రోత్సహించినా చట్ట రీత్యా నేరమని తెలిపారు. ప్రజలకు న్యాయపరమైన సమస్యలు ఉంటే స్థానిక న్యాయస్థానంలో గాని.. లేదా ప్రతి శని వారం రేపల్లె న్యాయస్థానంలో నిర్వహించే లోక్ అదాలత్‌లో న్యాయమూర్తి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవచ్చునని తెలిపారు.ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్లు సయ్యద్ తాహిర్, అహ్మద్, సిహెచ్.నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రేషన్ దుకాణాల్లో తనిఖీ

ప్రజాశక్తి-పంగులూరు

రేషన్ దుకాణాలకు సంబంధించి సమాచారం అందుబాటులో ఉంచాలని, అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పని తహశీల్దారు సింగరావు తెలిపారు. మండల పరిధిలోని ముప్పవరం గ్రామంలోని రేషన్ దుకాణాలను గురు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణాల్లోని రేషన్ సరుకుల నిల్వలను పరిశీలించారు. స్టాక్ వివరాలను ప్రజలకు, అధికారులకు అందుబాటులో ఉండే విధంగా బోర్డు ఏర్పాటు చేయాలని తెలిపారు. అక్రమాలకు పాల్పడకుండా నెలనెలా రేషన్ సరుకులు లబ్ధిదారులకు అందే విధంగా చూడాలన్నారు. ఎవరైనా అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డిటీ గీతా రాణి, ఆర్ఐ శ్వేత, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

గ్రావెల్ రోడ్డు పరిశీలన

.ప్రజాశక్తి- మేదరమెట్ల

మండలంలోని కోరిశపాడు గ్రామంలో జడ్‌పి జనరల్ ఫండ్‌తో నిర్మించిన గ్రావెల్ రోడ్డును డిప్యూటీ సిఇఒ పి. బాలమ్మ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా రోడ్డు నాణ్యత ప్రమాణాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించి అధికారులు తగు సూచనలను చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ ఆర్. రాజేశ్వరి ,పంచాయతీరాజ్ ఎఇ ప్రసాద్ ,గ్రామపంచాయతీ కార్యదర్శి డి.కోటేశ్వరి, ఎంఇఒ పున్నయ్య పాల్గొన్నారు.

గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది'

ప్రజాశక్తి- పర్చూరు

మండల పరిధిలోని పర్చూరు, ఉప్పుటూరు గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం ఎఒ రామ్మోహనరెడ్డి అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎడిఎ మోహనరావు మాట్లాడుతూ పొలం ఉన్న ప్రతి రైతు ఫార్మర్ ఐడి విశిష్ట గుర్తింపు సంఖ్య తీసుకోవాలన్నారు. రాబోవు కాలంలో ఈ గుర్తింపు ఐడి ఉంటేనే వ్యవసాయ శాఖ పథకాలు, సబ్సిడీలు అందజేస్తారని తెలిపారు. విత్తనాలు, రుణాలు, పంట నష్ట పరిహారం, ఇన్సూరెన్స్, అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ తదితర పథకాలు యూనిక్ నంబర్ తప్పని సరి అని తెలిపారు. ఎఒ రామ్మోహన రెడ్డి మాట్లాడుతూ శనగపంటలో వచ్చే ఎండు తెగుళ్ల, వేరుకుళ్ళు తెగులు నివారణకు రైతులు తప్పనిసరిగా పంట మార్పిడి విధానం అమలు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆదర్శ గ్రామ రైతులు, విఎఎ సౌమ్య, అరుణ, ఫిలీప్, ఆశ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ ఆంధ్రలో భాగస్వాములు కావాలి

ప్రజాశక్తి - చీరాల

పాఠశాలల్లో ఎకో క్లబ్‌లు విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ ప్రాజెక్టులను చేపట్టడానికి సాధికారత కల్పిస్తాయని రాష్ట్ర నేషనల్ గ్రీన్ కోర్ సంచాలకులు పి. స్రవంతి తెలిపారు. బాపట్ల జిల్లా పర్యటనలో భాగంగా చీరాలలోని పలు పాఠశాలలను గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా స్రవంతి మాట్లాడుతూ విద్యార్థులను ప్రభావితం చేయడానికి, వారి తల్లిదండ్రులను మరియు పొరుగు సమాజాలను నిమగ్నం చేయడానికి మంచి పర్యావరణ ప్రవర్తనను ప్రోత్సహించడానికి ఎకో క్లబ్ ఒక మంచి వేదిక అని తెలిపారు. .ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా నేషనల్ గ్రీన్ కోర్ ఆర్డినేటర్ పవని భాను చంద్రమూర్తి,ప్రాజెక్ట్ ఆఫీసర్ సత్యనారాయణ, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎకో క్లబ్ కన్వీనర్లు పాల్గొన్నారు.

మొక్కలు నాటుతున్న స్రవంతి

వివాదాస్పదంగా మారిన భూములను పరిశీలిస్తున్న ఆర్‌డిఒ

వివాదాస్పద భూముల పరిశీలన

ప్రజాశక్తి - పంగులూరు

మండల పరిధిలోని నూజిల్లపల్లి గ్రామంలో వివాదాస్పదంగా భూములను చీరాల ఆర్‌డిఒ చంద్రశేఖర నాయుడు గురువారం పరిశీలించారు. గ్రామానికి చెందిన మద్దినేని వెంకటేశ్వరరావు, మద్దినేని హనుమంతరావు మధ్య గత కొంతకాలంగా భూ సమస్య ఉంది. ఇటీవల కలెక్టర్‌కు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఈ సమస్యపై ఫిర్యాదు అందింది. అందులో భాగంగా ఆర్‌డిఒ చంద్రశేఖర్ నాయుడు నూజిల్లపల్లి వచ్చారు. ఇరుపక్షాలకు చెందిన రైతులు, రెవెన్యూతో మాట్లాడి సమస్యను అడిగి తెలుసుకున్నారు. సమస్యను త్వరగా పరిష్కరించాలని, అందుకు రైతులు కూడా సహకరించాలని ఆర్‌డిఒ తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు పి. సింగారావు, మండల సర్వేయర్ సురేష్, విఆర్ఒ పరశురామిరెడ్డి, డిఐ శ్రీనివాసరావు, గ్రామ సర్వేయర్ నాగార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక విద్యను నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వం

ఎస్‌టియు జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్

ప్రజాశక్తి - బాపట్ల

గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలలను నిర్వీర్యం చేసే విధంగా 117 జీవోకు కూటమి ప్రభుత్వం తెరతీయడం శోచనీయమని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్‌టియు) బాపట్ల జిల్లా అధ్యక్షుడు బడుగు శ్రీనివాస్ తెలిపారు. పాఠశాల విలీనంపై గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మోడల్ ప్రాతమిక పాఠశాలలు ఏర్పాటు చేయటం స్వాగతించదగ్గ విషయమని తెలిపారు. అయితే ఎస్సీ, ఎస్టీ, బడుగు బలహీన వర్గాలకు చెందిన పిల్లలు చదువుతున్న ప్రాథమిక పాఠశాలలలోని 3,4,5 తరగతులను మోడల్ పాఠశాలలో విలీనం చేయటం వల్ల పాఠశాల దూరం పెరగటం పెరుగుతుందన్నారు. ఈ కార్యర్కమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గుడివాడ అమరనాథ్, జిల్లా కన్వీనర్ పివి. నాగరాజు, రాష్ట్ర కౌన్సిలర్ ఉదయ శంకర్, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి నూరుబాషా సుభాని, ఆర్థిక కార్యదర్శి బొంతా వెంకటేశ్వర్లు,గవిని శ్రీనివాసరావు, నారాయణమూర్తి, శివాంజనేయులు, శివయ్య, ఎవి. నారాయణ, గుడారంకయ్య పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బడుగు శ్రీనివాస్

ఓటర్లతో మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్.గంగయ్య

ఎమ్మెల్సీగా లక్ష్మణరావుని గెలిపించండి

సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్.గంగయ్య

ప్రజాశక్తి-బాపట్ల

కృష్ణ, గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న లక్ష్మణరావుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి.. నిజాయతీకి పట్టం కడదామని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్.గంగయ్య ఓటర్లను కోరారు. గురువారం ఉదయం బాపట్ల ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల క్రీడా మైదానంలో పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీలో ఉన్న లక్ష్మణరావుకు ఓటేయాలని ఎన్నికల ప్రచారం నిర్వహించి కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రజా సమస్యలపై పోరాడే ఎమ్మెల్సీ లక్ష్మణరావును శాసనమండలికి పంపించాల్సిన అవసరాన్ని పట్టభద్రులైన ఓటర్లు గుర్తించాలన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, కర్షకులు, అంగన్వాడీలు, పేద, మధ్యతరగతి ప్రజల కష్టాలు తెలిసిన వ్యక్తిగా ఎమ్మెల్సీ లక్ష్మణరావు ప్రజావాణిని శాసనమండలిలో వినిపిస్తారని పేర్కొన్నారు. సిఐటియు నాయకులు కొండయ్య మాట్లాడుతూ సేవా తత్పరులు పిడిఎఫ్ ఎమ్మెల్సీగా పోటీలో ఉన్న కెఎస్.లక్ష్మణరావును గెలిపించాలని కోరారు. ప్రచార కార్యక్రమంలో సిఐటియు సీనియర్ నాయకులు నూతలపాటి కోటేశ్వరరావు, లక్ష్మణ, రంగారెడ్డి, కళాధర్, అనిల్, కె. నాగేశ్వరరావు పాల్గొన్నారు.

అప్రమత్తతతోనే ప్రమాద రహిత ప్రయాణం

ప్రజాశక్తి-బాపట్ల

మాట్లాడుతున్న ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నాగేంద్రప్రసాద్

అనుక్షణం అప్రమత్తతతోనే రహదారి ప్రమాదాలు నివారించగలమని రోడ్డు రవాణా సంస్థ నెల్లూరు జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నాగేంద్రప్రసాద్ ఆర్టీసీ సిబ్బందికి సూచించారు. గురువారం 36వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల ముగింపు సందర్భంగా బాపట్ల ఆర్టీసీ కొత్త బస్టాండ్ ఆవరణలో బాపట్ల ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో ప్రమాద రహిత ఆర్టీసీ డ్రైవర్లకు ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమానికి నాగేంద్రప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు భద్రతా వారోత్సవాలు మాసోత్సవాల్లో ప్రజల్లో రహదారి భద్రత పట్ల అవగాహన కల్పించాలన్నారు. ప్రధానంగా ఆర్టీసీ డ్రైవర్లు అత్యంత జాగరూకతతో ప్రమాద రహిత ప్రయాణం కొనసాగించాలన్నారు. ప్రయాణికుల భద్రతే ఆర్టీసీ లక్ష్యమన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో బాపట్ల, రేపల్లె, చీరాల, అద్దంకి, ఆర్టీసీ డిపోల్లో ప్రమాదరహిత ఆర్టీసీ బస్సు (చోదకులను) డ్రైవర్లను సన్మానించారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ శ్రీమన్నారాయణ, డిటిఓ పరంధామరెడ్డి, డిపిటీవో రవికాంత్, పట్టణ సిఐ రాంబాబు, బాపట్ల జోన్లో ప్రమాద రహిత డ్రైవరుగా ద్వితీయ బహుమతి అందుకున్న బిఎస్ఎస్.రావు, ట్రాఫిక్, గ్యారేజ్ సూపర్వైజర్లు, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం నేరం

ఆర్డీవో గ్లోరియా

ప్రజాశక్తి-బాపట్ల

మాట్లాడుతున్న ఆర్డీవో గ్లోరియా

ఆడపిల్లల సంఖ్యను పెంచి ఆడ మగ సమతుల్యతను కాపాడాలని బాపట్ల ఆర్డిఓ గ్లోరియా అన్నారు. గురువారం ఆర్డీవో కార్యాలయంలో జరిగిన పిసిపి ఎన్డిటి సబ్ డిస్ట్రిక్ మల్టీ సభ్యుల కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడారు. గ్లోరియా మాట్లాడుతూ పిసిపిఎన్ డిటి యాక్ట్ను నూటికి నూరు శాతం పకడ్బందీగా అమలు చేయాలన్నారు. ఆడపిల్లల ప్రాధాన్యతను వైద్య ఆరోగ్యశాఖ , అంగన్వాడీ సిబ్బంది, ఆశాలు ప్రజ లకు అవగాహన కల్పించాలన్నారు. స్కాన్ సెంటర్లను పక్కాగా తనిఖీ నిర్వహించి ప్రతి ఐదేళ్ళ కొకసారి ఒకసారి రెన్యువల్ చేయాలన్నారు. పిసిపి ఎన్డిటి నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా చర్యలకు పాల్పడినట్లయితే వారిపై కఠిన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. సమావేశంలో డాక్టర్ సౌజన్య, ఎన్సిడిపిఓ డాక్టర్ బ్రహ్మం, గైనకాలజిస్ట్ శాంతి ,వైష్ణవి, పీడియాట్రిషన్ డాక్టర్ సౌధన్య, సీఐ కే శ్రీనివాసరావు, రోజ్ ఎన్జీవో ప్రసాదరావు, డిప్యూటీ డెమో బి. మరియమ్మ పాల్గొన్నారు.

ప్రతి బుల్లెట్ లక్ష్యాన్ని ఛేధించాలి: ఎస్పీ

ప్రజాశక్తి-చీమకుర్తి, ఒంగోలు క్రైం

ఫైరింగ్ ప్రాక్టీస్‌లో పాల్గొన్న ఎస్పీ దామోదర్

ఫైరింగ్ ప్రాక్టీస్ సెషన్‌లో ప్రథమ స్థానంలో నిలిచిన ఒంగోలు ట్రాఫిక్ సిఐ పాండురంగారావును అభినందిస్తున్న ఎస్పీ దామోదర్

ప్రతి బుల్లెట్ లక్ష్యాన్ని ఛేధించేలా తర్ఫీదు పొందాలని ఎస్పీ దామోదర్ సూచించారు. ఫైరింగ్ సాధన ప్రక్రియలో భాగంగా చీమకుర్తిలో గల జిల్లా ఫైరింగ్ రేంజ్‌లో పోలీసు అధికారులకు నిర్వహించిన వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్ సెషన్‌ను గురువారం జిల్లా ఎస్పీ సందర్శించి.. అక్కడ చేస్తున్న ఫైరింగ్ ప్రక్రియ గూర్చి అధికారులకు పలు సూచనలు చేశారు. ఫైరింగ్ సాధన ప్రక్రియలో జిల్లా ఎస్పీ స్వయంగా పాల్గొని ఫైరింగ్ ప్రాక్టీస్ చేసే అధికారులలో ఉత్సాహాన్ని, మనోధైర్యాన్ని నింపారు. ఈ ఫైరింగ్ లో ప్రతి అధికారి పాల్గొని మంచి మెళకువలు నేర్చుకొని, ఫైరింగ్ నందు ఉన్న సందేహాలను నివత్తి చేసుకోవాలని సూచించారు. ఫైరింగ్ రేంజ్ నందు క్రమశిక్షణ అత్యంత ప్రాముఖ్యం వహిస్తుందని, కావున ఫైరింగ్ రేంజ్ అధికారుల సూచనల మేరకు ఫైరింగ్ జాగ్రత్తగా, ఏకాగ్రతతో చెయ్యాలని, ప్రతి ఒక్క బుల్లెట్ టార్గెట్ వైపే బుల్స్ ఐ పడే విధంగా తర్ఫీదు పొందాలన్నారు. కొత్తగా వచ్చిన ఆయుధాల గురించి పూర్తి స్థాయిలో తర్ఫీదు పొంది అత్యవసర సమయాలలో ప్రజల, ప్రభుత్వ, ధన,ప్రాణ రక్షణ కోసం ఎల్లవేళలా సంసిద్ధులై ఉండాలని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల సేవలు చాలా కీలకమని, అదేవిధంగా అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని జిల్లా పోలీసు శాఖ ఉన్నతి కోసం ముందడుగు వేయాలని సూచించారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఎఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్‌బాబు, డీఎస్పీలు లక్ష్మినారాయణ, నాగరాజు, సాయి ఈశ్వర్ యశ్వంత్, కె.శ్రీనివాసరావు, సీఐలు, ఆర్ఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

16న 'ప్రకాశం బాలోత్సవం'

- 38 అకడమిక్ అంశాలు
- 17 కల్చరల్ అంశాలు
- 8 స్టేజీలపై సాంస్కృతిక కార్యక్రమాలు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ఈ నెల 16న ఒంగోలు పీవీఆర్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగే 'ప్రకాశం బాలోత్సవం' కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బాలోత్సవం నిర్వాహకులు కోరారు. బాలోత్సవ ఏర్పాట్లు, నిర్వహణపై గురువారం నాడు స్థానిక ఎల్‌బిజి భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో బాలోత్సవం అధ్యక్షులు బండారు లక్ష్మీనారాయణ మాట్లాడారు. బాలల భవిష్యత్తు కోసం పెద్దలు చేస్తున్న ఈ బాలల వేడుకలో పెద్దలందరూ భాగస్వాములు కావాలని కోరారు. ప్రతియేటా రెండు రోజుల పాటు నిర్వహించే ఈ కార్యక్రమం ఈ ఏడాది ఒక్కరోజుకే కుదించామని తెలిపారు. ఈ ఒక్క రోజులో కార్యక్రమాలన్నీ నిర్వహించే దిశగా ఏర్పాట్లు జరుగుతున్నట్లు వివరించారు. బాలలలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు, వారిలో దేశభక్తిని ఇనుమడుంప చేయడానికి ఆయా పాఠశాలల ఉపాధ్యాయులందరూ విద్యార్థులను ప్రోత్సహించి హాజరయ్యేందుకు సహకరించాలని కోరారు. అమరావతి బాలోత్సవం కార్యదర్శి యువి రామరాజు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా బాలల అభ్యున్నతి కాంక్షించే వారందరూ ఈ బాలోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ బాలోత్సవ ప్రక్రియ విద్యార్థుల్లో వున్న సజనాత్మకతను వెలికితీసేందుకు దోహదపడుతుందన్నారు. విద్యార్థుల ఆలోచన విధానాన్ని మార్చేందుకు, చదువు పట్ల ఆసక్తిని పెంచేందుకు, ప్రధానంగా విద్యార్థులు మధ్య ఐక్యతను సాధించేందుకు కార్యక్రమాలు ఉపకరిస్తున్నట్లు తెలిపారు. బాలోత్సవం ప్రధాన కార్యదర్శి కె.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఈ నెల 16న ఉదయం 9 గంటలకు పతాక ఆవిష్కరణతో బాలోత్సవం ప్రారంభం అవుతుందన్నారు. ముఖ్య అతిథులుగా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, ఎస్పీ ఎ.దామోదర్, శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్‌రావు, జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఒంగోలు మేయర్ గంగాడ సుజాత హాజరవుతారన్నారు. బాలోత్సవం ఉపాధ్యక్షులు దామా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఫిబ్రవరి 15న రాత్రి 6 గంటలకు ప్రదర్శించే సాంస్కృతిక కార్యక్రమాలను జయప్రదం చేయాలని కోరారు.

బాలోత్సవం వర్కింగ్ ప్రెసిడెంట్ డి.వీరాంజనేయులు మాట్లాడుతూ ఈ బాలోత్సవం నిర్వహణలో 300 మంది ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా పిల్లల కోసం పనిచేస్తారన్నారు. బాలోత్సవం ఉపాధ్యక్షులు సిహెచ్.వినోద్ మాట్లాడుతూ బాలోత్సవం నిర్వహణకు 100 మంది ఎన్‌సిసి , ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, ఒంగోలు ఇంస్టాగ్రామ్ సోషల్ మీడియా ప్రముఖులు స్వచ్ఛందంగా సేవలు అందిస్తారన్నారు. బాలోత్సవ నిర్వహణలో పాల్గొనడానికి ఆసక్తి గల వారు ముందుకు రావాలని కోరారు. సమావేశంలో బాలోత్సవం కార్యదర్శి బాలకోటయ్య, ఉపాధ్యక్షులు కెవిఫ్ బాబు, నాయకులు ప్రవీణ్, వీరాస్వామి, విజయ్ పాల్గొన్నారు.

● కనువిందుగా సంధ్యా సమయం

మద్దిపాడు మండలం, మల్లవరం డ్యామ్ వద్ద సూర్యుడు అస్తమిస్తున్న వేళ 'ప్రజాశక్తి' కెమెరా క్లిక్‌మనిపించిన దృశ్యం..

- ప్రజాశక్తి, ఒంగోలు ఫొటోగ్రాఫర్